ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5

విశాఖపట్నం

జిల్లా వార్తలు

బుధవారం 4 సెప్టెంబరు 2024



స్టాండింగ్ కమిటీ సమావేశం వాయిదా

విశాఖపట్నం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని వాయిదా వేసినట్టు కార్యదర్శి ఎంవీడీ ఫణీరాం మంగళవారం తెలిపారు. కమిటీ సమావేశం బుధవారం జరపాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ మేరకు సభ్యులకు ఇప్పటికే 280 అంశాలతో కూడిన ఎజెండాను పంపిణీ చేశారు. అయితే జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్‌తోపాటు అధికారులు, సిబ్బంది విజయవాడలో వరద సహాయక చర్యల కోసం తరలివెళ్లారు. దీంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్టు ఫణీరాం తెలిపారు.

మహా విలీనం



ఆనందపురం మండల ప్రజాప్రతినిధులు, నాయకులతో గంటా శ్రీనివాసరావు చర్చలు

జీవీఎంసీలోకి భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలు?

- మొత్తం 64 పంచాయతీలు...
- క్యాంపు కార్యాలయంలో నాయకులతో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమావేశం
- నగర పాలక సంస్థలో కలిస్తే శరవేగంగా అభివృద్ధి చెందుతాయని వెల్లడి
- పదేళ్ల వరకూ ఇంటి పన్నులు పెంచకుండా చూస్తానని హామీ
- నాయకుల అంగీకారం

భీమునిపట్నం, సెప్టెంబరు 3:

మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ)లో భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల పరిధిలోని 64 పంచాయతీల విలీనం ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్టు తెలిసింది. ఇదే విషయమై మంగళవారం బీచ్‌రోడ్డులో గల తన క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు మూడు మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో వేర్వేరుగా సమావేశమై చర్చించారు.

ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవీఎంసీలో విలీనం కావడం వల్ల గ్రామీణ ప్రాంతాలు త్వరితగతిన అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఉంటాయన్నారు. ముఖ్యంగా భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వచ్చిన తర్వాత ఈ ప్రాంతాలన్నీ శరవేగంగా అభివృద్ధి సాధిస్తాయన్నారు. ఈ క్రమంలో పట్టణంలో గల మూడు ప్రధాన రహదారులను కూడా విస్తరిస్తామన్నారు. విలీనం తర్వాత ఈ ప్రాంత భూముల విలువ కూడా పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో పట్టణాలు, నగరాలకు ఆనుకుని ఉన్న గ్రామీణ ప్రాంతాలను ఆయా కార్పొరేషన్లలో విలీనం చేయాలన్నది తమ ప్రభుత్వ విధాన నిర్ణయమన్నారు. ఇది ఒక్క జీవీఎంసీకే పరిమితం కాదని అందరూ గుర్తించాలన్నారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ ప్రక్రియ సామరస్యంగా పూర్తికావాలన్నది తమ అభిమతమన్నారు. అందుకే స్థానిక నాయకుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత ప్రభుత్వం అధికారిక నిర్ణయం వెలువడుతుందని మునిసిపల్ మంత్రి పి.నారాయణ సూచించారన్నారు. కాగా జీవీఎంసీ విలీనమైతే ఇంటి పన్నులు పెరిగిపోతాయని, ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం ఆగిపోతుందని, దాని వల్ల ఉపాధి పనులు చేసుకుని బతుకుతున్న గ్రామీణ ప్రాంతాల వాసులు ఆర్థికంగా ఇబ్బందిపడతారని ఈ సందర్భంగా పలువురు ఆందోళన వ్యక్తం చేసినట్టు తెలిసింది. అందుకు గంటా మాట్లాడుతూ విలీనమైన పదేళ్ల వరకూ ఇంటి పన్నులు పెరిగే అవకాశం ... మిగతా 6వ పేజీలో

విమానానికి బాంబు బెదిరింపు

- ఢిల్లీ నుంచి విశాఖ చేరిన తరువాత సమాచారం
- క్షుణ్ణంగా తనిఖీ చేసిన భద్రతా సిబ్బంది
- ప్రమాదం లేదని నిర్ధారణ

గోపాలపట్నం (విశాఖపట్నం), సెప్టెంబరు 3: ఢిల్లీ నుంచి విశాఖపట్నం వచ్చిన విమానానికి బాంబు బెదిరింపు కాల్ రావడంతో విమానాశ్రయంలో కలకలం రేగింది. విమానాశ్రయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం...మంగళవారం సాయంత్రం 5.40 గంటలకు ఏఐ 471 (ఎయిర్ ఇండియా) విమానం ఢిల్లీ విమానాశ్రయం నుంచి విశాఖపట్నం బయలుదేరింది. విమానం బయలుదేరిన కొద్దిసేపటికే ఢిల్లీ విమానాశ్రయానికి ఓ ఆగంతకుడు ఫోన్ చేసి విమానంలో బాంబు ఉన్నట్టు చెప్పాడు. దీంతో అప్రమత్తమైన ఢిల్లీ విమానాశ్రయం అధికారులు విశాఖపట్నం విమానాశ్రయ అధికారులకు సమాచారం అందజేశారు. ఈ విమానం రాత్రి 8.05 గంటలకు విశాఖపట్నం చేరుకోగా... 8.19 గంటలకు ఢిల్లీ విమానాశ్రయ అధికారులు సమాచారం ఇచ్చారు. దీంతో విశాఖ విమానాశ్రయం అధికారులు భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రయాణికులను, లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం బయటకు పంపారు. ఆ తరువాత భద్రతా సిబ్బంది అధికారుల సూచనతో నిబంధనలను ... మిగతా 6వ పేజీలో

ఆర్‌ఐఎన్‌ఎల్ (విశాఖ ఉక్కు) కొత్త సీఎండీగా ఎస్.శక్తిమణి

- బిజినెస్ పేజీలో

విజయసాయిరెడ్డి అక్రమ నిర్మాణం నేడు కూల్చివేత?

- వార్త మెయిన్ 2లో

ఈ నెల 10న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం

చెత్త పన్ను రద్దు?

- కూటమి ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు యోచన
- తాము అధికారంలోకి వస్తే యూజర్ చార్జీలు రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ
- ఇప్పటికే వసూళ్లను నిలిపివేసిన జీవీఎంసీ అధికారులు





(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

చెత్త సేకరణపై యూజర్ చార్జీలను రద్దు చేయాలని కూటమి నేతలతోపాటు కార్పొరేటర్లు భావిస్తున్నారు. ఈనెల పదో తేదీన జరిగే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్త సేకరణకు పన్ను వసూలు చేయడంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో తాము అధికారంలోకి వస్తే చెత్తపై వసూలు చేస్తున్న పన్నును రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో కూటమి నేతలు హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చేందుకు సిద్ధమవుతున్నారు.

నగర పరిధిలో నివాసాలతోపాటు వాణిజ్య సముదాయాలనుంచి చెత్త సేకరించినందుకు యూజర్ చార్జీల పేరుతో పన్ను వసూలుచేసే ప్రక్రియకు గత వైసీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఘన వ్యర్థాల నిర్వహణ చట్టం-2016 ప్రకారం చెత్త సేకరణ, తరలింపు శాస్త్రీయంగా నిర్వహించడానికి ప్రజల నుంచి యూజర్ చార్జీలు వసూలు చేస్తున్నట్టు ప్రకటించింది. రెసిడెన్షియల్ కేటగిరీలో ఉన్న 5,87,910 అసెస్‌మెంట్లు, కమర్షియల్ కేటగిరీలో 25,722 అసెస్‌మెంట్ల నుంచి యూజర్ చార్జీలు వసూలు చేయాలని ఆదేశించింది. ఇందుకు జీవీఎంసీ కౌన్సిల్ ఆమోదం తప్పనిసరి కావడంతో పాలకవర్గం పెద్దలు నివాసభవనాలను నెలకు రూ.120 చొప్పున, మురికివాడల్లో అయితే రూ.60 చొప్పున, కమర్షియల్ కేటగిరీ అయితే నెలకు కనిష్ఠంగా రూ.200 నుంచి గరిష్ఠంగా రూ.15 వేల వరకూ వసూలు చేసేలా ప్రతిపాదనలు తయారుచేశారు. దీనిపై 2021 జూన్‌లో జరిగిన కౌన్సిల్ సమావేశంలో టీడీపీ, జనసేన, వామపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ వైసీపీకి సంఖ్యాబలం ఉండడంతో ఏకపక్షంగా ఆమోదించుకుంది. అదే ఏడాది నవంబరు నుంచి యూజర్ చార్జీల వసూలుకు రంగం సిద్ధం చేశారు. వలంటీర్లతోపాటు వార్డు సచివాలయంలోని శానిటరీ సెక్రటరీలు తమ పరిధిలోని నివాసాలు, దుకాణాలకు వెళ్లి నుంచి యూజర్ చార్జీలు వసూలు చేయాలని ఆదేశించారు. దీని ప్రకారం ప్రతి నెలా రెసిడెన్షియల్ కేటగిరీలో ఉన్న 5,87,910 అసెస్‌మెంట్ల నుంచి రూ.7.05 కోట్లు, వాణిజ్యపరమైన కేటగిరీలో ఉన్న 25,722 అసెస్‌మెంట్ల నుంచి రూ.69.83 లక్షలు..మొత్తం రూ.7.77 కోట్లు వసూలు అవుతుందని అంచనా వేశారు. అయితే యూజర్ చార్జీలు వసూలును నగరవాసులు తీవ్రంగా వ్యతిరేకించడంతోపాటు సిబ్బందిపై తిరుగుబాటు చేశారు. దీంతో కొంతకాలం వెనకడుగువేసిన అధికారులు ప్రభుత్వం నుంచి ఒత్తిడి పెరగడంతో వార్డు సచివాలయ కార్యదర్శులకు టార్గెట్లు ఇచ్చారు. లక్ష్యం చేరుకోని వారికి చార్జిమెమోలు జారీ చేసి హడలెత్తించారు. దీంతో వారు ఆందోళనలకు దిగుతుండేవారు. ఇదిలావుండగా తాము అధికారంలోకి వస్తే చెత్తసేకరణపై యూజర్ చార్జీలను రద్దు చేస్తామని ... మిగతా 6వ పేజీలో

విద్యా సమాఖ్య కేంద్రం మూత

- 30 మంది టీచర్లు వెనక్కి...
- రెండు రోజుల క్రితం ఆదేశాలు
- వైసీపీ ప్రభుత్వ హయాంలో భీమిలి డైట్‌లో ఏర్పాటు
- సెంటర్ పనితీరుపై ఆది నుంచి విమర్శలు
- పట్టించుకోని గత పాలకులు
- ప్రభుత్వం మారడంతో మూసివేతకు నిర్ణయం
- త్వరలో మినీ కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు



భీమిలి డైట్‌లో ఉన్న కమాండ్ కంట్రోల్ ఆఫీస్

విశాఖపట్నం/భీమిలి, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): భీమిలి డైట్ (డిస్ట్రిక్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్)లో రెండేళ్ల నుంచి నిర్వహిస్తున్న విద్యా సమాఖ్య కేంద్రాన్ని (కమాండ్ కంట్రోల్ సెంటర్) మూసివేయాల్సిందిగా పాఠశాల విద్యా శాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు. అక్కడ పనిచేస్తున్న 30 మంది టీచర్లను గతంలో పనిచేసిన పాఠశాలలకు పంపించేశారు. వైసీపీ ప్రభుత్వం 2022 నవంబరులో భీమిలిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుచేసి, అందులో పనిచేసేందుకు పలు జిల్లాల నుంచి 30 మంది టీచర్లను డిప్యూటేషన్‌పై నియమించింది. వారు ఇక్కడ నుంచి రాష్ట్ర స్థాయిలో పాఠశాల విద్యా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు, పాఠశాలలను పర్యవేక్షించాలని సూచించింది. ఒక్కొక్కరికీ ఒక్కో జిల్లా అప్పగించింది. పాఠశాలల్లో మరుగుదొడ్లు శుభ్రం చేసిన తరువాత అప్‌లోడ్ చేసే ఫొటోలు, మధ్యాహ్న భోజనం ఫొటోలు, టీచర్ల అటెండెన్స్, ఇతరత్రా కార్యక్రమాలు అమలు తీరును ఎప్పటికప్పుడు గమనిస్తుండాలని ఆదేశించింది. అయితే కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో 30 మందికి సరిపడా పని లేకపోయినా ప్రభుత్వంలో పలుకుబడి ఉన్న వ్యక్తుల ద్వారా పలువురు టీచర్లు డిప్యూటేషన్ వేయించుకున్నారనే ఆరోపణలు వచ్చాయి. శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పనిచేయాల్సిన ఉపాధ్యాయులు విశాఖలో ఉండాలన్న ఉద్దేశంతో ఈ సెంటర్‌లో పోస్టింగ్ తెచ్చుకున్నారు. అలాగే నగర శివారులోని ఒక పాఠశాలలో ఒక టీచరు ఎనిమిదేళ్లుగా పనిచేస్తున్నారు. గత ఏడాది బదిలీల్లో సదరు టీచరు ఏజెన్సీకి బదిలీ కావల్సి ఉంది. బదిలీ తప్పించుకునేందుకు డిప్యూటేషన్‌పై కమాండ్ కంట్రోల్ రూమ్‌కు వెళ్లారు. ఇక కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరుపై చాలాకాలంగా ఫిర్యాదులు వచ్చినా విద్యా శాఖ అధికారులు పట్టించుకోలేదని ఉపాధ్యాయ సంఘాలు విమర్శిస్తుండేవి. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో గత పాలకులకు అస్మదీయులైన టీచర్లతో నిండిన ... మిగతా 6వ పేజీలో

బీచ్ రోడ్డులో హెలీకాప్టర్ మ్యూజియం

- యుహెచ్-3హెచ్ ఇవ్వడానికి నేవీ అంగీకారం
- రూ.80 లక్షలతో టెండర్లు ఆహ్వానించిన వీఎంఆర్‌డీఏ
- టీయూ-142, సీ హ్యారియర్ మ్యూజియాల చెంతనే ఏయూ కన్వెన్షన్ సెంటర్ ముందు ఏర్పాటు



హెలీకాప్టర్ మ్యూజియం నమూనా

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నం ఆర్‌కే బీచ్‌రోడ్డులో మరో కొత్త మ్యూజియం రానుంది. ఇప్పటికే ఐదు మ్యూజియాలు ఉన్నాయి. అందులో జీవీఎంసీకి చెందిన మత్స్యదర్శినిని మినహాయిస్తే మిగిలిన నాలుగు తూర్పు నౌకాదళానికి చెందినవే. అందులో ఒకటి నేవీకి సంబంధించిన నౌకలు, ఆయుధాలతో కూడిన విశాఖ మ్యూజియం కాగా మరొకటి కురుసుర సబ్‌మెరైన్ మ్యూజియం. మిగిలిన రెండిండిలో ఒకటి టీయూ-142 యుద్ధ విమానం కాగా మరొకటి సీ హ్యారియర్ హెలికాప్టర్ మ్యూజియం. చాలాకాలంగా బీచ్‌రోడ్డులో నేవీ మ్యూజియం కాంప్లెక్స్ ఏర్పాటుచేయాలని భావిస్తోంది. దీనికి వీఎంఆర్‌డీఏ సహకారం కోరింది. ఎలా ఉండాలనే దానిపై ఐదేళ్ల క్రితమే చర్చలు జరిగాయి. అయితే అన్నింటిని తీసుకువచ్చి ఆర్‌కే బీచ్‌లో పెడితే ట్రాఫిక్ సమస్య పెరిగిపోతుందని, పార్కింగ్ సదుపాయాలు లేవని స్థానిక రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అభ్యంతరాలు వ్యక్తంచేయడంతో కాంప్లెక్స్ నిర్మాణం ప్రతిపాదన ఆగిపోయింది. అయితే నేవీలో డీ కమిషనింగ్ చేసిన వాటిని వీఎంఆర్‌డీఏ చాలా చక్కటి మ్యూజియాలుగా మలిచి ప్రజాదరణ పొందేలా తీర్చిదిద్దడంతో తూర్పు నౌకాదళం మరో ప్రతిపాదనతో ముందుకు వచ్చింది. నేవీలో పదిహేడేళ్లు సుదీర్ఘ సేవలు అందించి ఈ ఏడాది జూన్ 28వ తేదీన ఐఎన్ఎస్ డేగాలో డీ కమిషనింగ్ జరిగిన 'యుహెచ్-3హెచ్' హెలికాప్టర్‌ను ఇస్తామని, దానిని కూడా మ్యూజియంగా మలచాలని కలెక్టర్ ద్వారా వీఎంఆర్‌డీఏను కోరింది. దానికి వారు సానుకూలంగా స్పందించడంతో అందుకు తగిన ఏర్పాట్లు మొదలయ్యాయి. ప్రస్తుతం టీయూ-142 యుద్ధ విమానం, సీ హ్యారియర్ మ్యూజియాల చెంతనే ఏయూ కన్వెన్షన్ సెంటర్ ముందు యుహెచ్-3హెచ్ మ్యూజియం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సీ హ్యారియర్‌లా దీనిని గాలిలో వేలాడ దీయకుండా కిందనే ఉంచేలా డిజైన్ తయారుచేశారు. మూడు వైపులా ఫేస్‌డ్ (ముఖద్వారం) వచ్చేలా అద్దాలతో చక్కటి డిజైన్ రూపొందించారు. దీనికి సుమారుగా రూ.80 లక్షల వ్యయం అవుతుందని అంచనా వేశారు. తాజాగా వీఎంఆర్‌డీఏ ముఖద్వారం నిర్మాణానికి టెండర్లు పిలిచింది. ఇది కూడా పూర్తయితే బీచ్‌కు అదనపు ఆకర్షణ అవుతుంది.

గస్తీ, సహాయక చర్యల్లో ధీశాలి

యుహెచ్-3 హెచ్ హెలికాప్టర్ నేవీలోకి 2007లో ప్రవేశించింది. యుద్ధనౌక ఐఎన్ఎస్ జలాశ్వతో అనుసంధానంగా పనిచేసింది. తీర ప్రాంత గస్తీకి, విపత్తుల సమయంలో సహాయ కార్యక్రమాలు చేపట్టడానికి, సముద్రంలో తప్పిపోయిన వారిని గాలించడానికి, నేవీకి సంబంధించిన సరకులను తరలించడానికి దీనిని ఎక్కువగా ... మిగతా 6వ పేజీలో

కదంతొక్కిన కార్మికులు

ఏఐటీయూసీ జాతీయ సమావేశాలు ముగింపు సందర్భంగా మంగళవారం సాయంత్రం నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

- వార్త 6లో





ఢీకొన్న లారీలు

అదుపు తప్పిన లారీ

రెండు లారీల డ్రైవర్లు సహా ముగ్గురి మృతి

ఆనందపురం వద్ద ఘోర ప్రమాదం



ప్రదీప్‌కుమార్



రాహుల్‌కుమార్ ప్రధాన్



గౌరీశంకర్

ఆనందపురం, సెప్టెంబరు 3:

జాతీయ రహదారిపై విశాఖపట్నం జిల్లా ఆనందపురం వద్ద మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందారు. మరొకరు స్వల్పంగా గాయపడ్డారు. ఇందుకు సంబంధించి పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి.

ఒడిశాకు చెందిన కంటైనర్ లారీ డ్రైవర్ రాహుల్ కుమార్ ప్రధాన్ అలియాస్ భాస్కర్ (32) పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు నుంచి చేపల లోడుతో సోమవారం సాయంత్రం భువనేశ్వర్ బయలుదేరాడు. ఆనందపురం బ్రిడ్జిపైకి వచ్చేసరికి భాస్కర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో కంటైనర్ లారీ అదుపుతప్పి డివైడర్ పైనుంచి అవతలి మార్గంలోకి వచ్చి... ఆ సమయంలో ఒడిశాలోని రాయగడ నుంచి అట్టల లోడుతో ఖమ్మం వెళుతున్న లారీని ఢీకొంది. ఈ క్రమంలో రెండు లారీలు బోల్తాపడ్డాయి. ప్రమాదంలో భాస్కర్‌తో పాటు అట్టల లోడు లారీ డ్రైవర్ రాయగడ జిల్లా జిమిడిపేటకు చెందిన వన్నల గౌరీశంకర్ (35) సంఘటనా స్థలంలోనే మృతిచెందారు. చేపల లోడుతో వెళుతున్న లారీ క్లీనర్ ప్రదీప్‌కుమార్‌కు తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ ఉదయం మృతిచెందాడు. మరో లారీ క్లీనర్ కె.ఢిల్లీశ్వరరావు స్వల్పంగా గాయపడ్డాడు. సమాచారం అందిన వెంటనే ఆనందపురం ఎస్ఐ సంతోష్, ట్రాఫిక్ ఎస్ఐ పాపారావులు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. వన్నల గౌరీశంకర్‌కు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నట్టు తెలిసింది. భాస్కర్, ప్రధాన్‌ల కుటుంబ వివరాలు తెలియలేదు. కేసును సీఐ తిరుమలరావు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలికల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



అవగాహన కల్పిస్తున్న కృష్ణ శ్రీ

కంచరపాలెం, సెప్టెంబరు 3: బాలికలు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వ బాలికల ఐటీఐ ప్రిన్సిపాల్ జీవీ రమణరావు, ట్రైనింగ్ అధికారి కృష్ణ శ్రీ అన్నారు. బీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కంచరపాలెం ప్రభుత్వ బాలికల ఐటీఐలో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ గైనకాలజిస్టు నిర్మల మాట్లాడుతు బాలికల్లో వచ్చే మానసి, మానసిక, శారీరక మార్పులపై అవగాహన కల్పించారు. ఐటీఐ సిబ్బంది, బీఎస్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు సుజాత, త్రినాద్, కృష్ణారావు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వన మహోత్సవం



మొక్కలు నాటుతున్న ప్రతినిధులు

మహరాణిపేట, సెప్టెంబరు 3: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వనమహోత్సవం నిర్వహించారు. మంగళవారం ఆంధ్ర యూనివర్సిటీ ఆధ్వర్యంలోని పాఠశాలలో రోటరీ క్లబ్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ట్రస్టు ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఇ.ఎన్. ధనుంజయ్ మాట్లాడారు. మొక్కలు లేకుంటే అనేక అనర్థాలు వస్తాయని హెచ్చరించారు. రోటరీక్లబ్ ప్రతినిధులు బి. మధు, బి. మణిమాల అబ్దుల్ కలాం అజాద్ ట్రస్టు చైర్మన్ ఖాజా రహమ్‌తుల్లా, ఎస్‌కే బేగం, టి. ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంపై వ్యాసరచన పోటీలు



అవగాహన కల్పిస్తున్న అప్తాల్మిక్ ఆఫీసర్ సురేష్

సీతంపేట, సెప్టెంబరు 3: జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా జిల్లా అంధత్వ నివారణా సంస్థ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ వి. మీనాక్షి ఆధ్వర్యంలో జ్ఞాననికేతన్ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే, నేత్రదానం అవశ్యకత, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అప్తాల్మిక్ ఆఫీసర్ ఆర్.సురేష్, కె.అనితల ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బ్రోచర్లను పంపిణీ చేసి తల్లిదండ్రులకు తోటివారికి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సునీత, హెడ్‌మాస్టర్ పి.సురేష్‌కుమార్, గణేష్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ టోర్నీ విజేతగా వీఎఫ్‌సీ



విన్నర్స్‌గా నిలిచిన వీఎఫ్‌సీ జట్టు

విశాఖపట్నం (స్పోర్ట్సు), సెప్టెంబరు 2: సింగమాంబ ఫుట్‌బాల్ క్లబ్ 13వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన గెద్దాల శ్రీను, పైడిరాజు స్మారక స్మారక 7ఏ సైడ్ సీనియర్ ఫుట్‌బాల్ టోర్నీలో వెలంపేట ఫుట్‌బాల్ క్లబ్ చాంపియన్‌గా నిలిచింది. సాలిగ్రామపురం పోర్టు గ్రౌండ్‌లో జరిగిన ఫైనల్స్‌లో వెలంపేట ఎఫ్‌సీ 3-2 గోల్స్ తేడాతో సింగమాంబ ఎఫ్‌సీపై గెలుపొంది ట్రోఫీని కైవసం చేసుకుంది. మ్యాచ్ నిర్ణీత సమయానికి ఇరుజట్లు గోల్‌చేయకపోవడంతో రిఫరీలు షూటౌట్స్ నిర్వహించారు. షూటౌట్స్‌లో వెలంపేట ఎఫ్‌సీ మూడు గోల్స్ చేయగా, సింగమాంబ ఎఫ్‌సీ రెండు గోల్స్‌కు పరిమితమైంది. ఫైనల్స్ మ్యాచ్‌కు ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను అభినందించారు. టోర్నీ ముగింపు కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండా ప్రసాద్, నిర్వాహకులు రాజేష్, సంతోష్ పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంటును ప్రైవేటీకరిస్తే ఊరుకోం

» ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్

డాబాగార్డెన్స్ (విశాఖపట్నం), సెప్టెంబరు 3: ప్రజల సొమ్ముతో ఏర్పాటైన ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు విక్రయించే హక్కు ప్రధాని నరేంద్రమోదీకి లేదని ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ అన్నారు. ఏఐటీయూసీ జనరల్ కౌన్సిల్ సమావేశాలు ముగింపు సందర్భంగా మంగళవారం సాయంత్రం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదురుగా గల గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. ఎందరో ప్రాణత్యాగాల ఫలితంగా ఏర్పాటైన విశాఖ స్టీల్‌ప్లాంటును ప్రైవేటీకరిస్తే సహించేది లేదన్నారు. స్టీల్‌ప్లాంటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే గర్వకారణమన్నారు. పెద్దఎత్తున ప్రకృతి వనరులను కార్పొరేట్లకు మోదీ ప్రభుత్వం దోచిపెడుతోందని ఆరోపించారు. పార్లమెంటులో ఎటువంటి చర్చా లేకుండా ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర కార్మిక సంఘాలు బ్లాక్ డే పాటిస్తున్నట్టు పేర్కొన్నారు. దేశంలో మహిళలపై లైంగిక వేధింపులు అధికమయ్యాయన్నారు. మణిపూర్ బాధితులను ప్రధాని కనీసం పరామర్శించలేదన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ పని ప్రదేశాల్లో కార్మికులకు భద్రత ఉండడం లేదని, దీనిపై పోరాడాలన్నారు. తెలంగాణ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి యూసఫ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కనీస వేతన బోర్డును ఏర్పాటు చేయకపోవడంతో కోర్టు ఉత్తర్వులతో తామే



జనరల్ కౌన్సిల్ సమావేశాల్లో సంఘీభావం తెలుపుతున్న నాయకులు

ఏర్పాటు చేయించినట్టు గుర్తుచేశారు. సమావేశంలో అఖిల భారత ఏఐటీయూసీ అధ్యక్షులు రామేంద్రకుమార్, ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ఆర్.రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, జిల్లా కార్యదర్శి జి.ఎస్.జె.అచ్యుతరావు, సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సభకు ముందు మంగళవారం డాబాగార్డెన్స్ సరస్వతీ పార్కు జంక్షన్ నుంచి అంబేద్కర్ జంక్షన్ మీదుగా సిటీ సెంట్రల్ పార్కు నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు.

కాంట్రాక్టు కార్మికులకు జీతాలు చెల్లించాలి



కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

అక్కయ్యపాలెం, సెప్టెంబరు 3: ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, సెక్యూరిటీ గార్డులు, సూపర్‌వైజర్లకు అయా యాజమాన్యాలు వేతనాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాష్ కార్మిక శాఖాధికారులను కోరారు. అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలోని కార్మిక శాఖ కార్యాలయం ఎదుట మంగళవారం నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులతో హాస్పిటల్స్ సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాల్స్, డీసీహెచ్‌ఎస్‌లు వెట్టి చాకిరీ చేయించుకోవడంతో పాటు పెరిగిన జీతాలు చెల్లించకుండా ఆయా యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం కార్మిక శాఖాధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏజీటీయూసీ నాయకులు ఆర్‌వీఎస్ కుమార్, జి.వామనమూర్తి, కోన లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వైజాగ్‌పటం క్లబ్ గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే వంశీకృష్ణ

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 3: వైజాగ్‌పటం క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగాఎన్నుకున్నట్టు క్లబ్ సెక్రటరీ బి. రాజు పాత్రుడు తెలిపారు. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎవరు ఉంటారో వారిని తమ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం అనవాయితీ వస్తోందన్నారు. ఐదేళ్లగా పాటు ఈ పదవిలో ఉంటారన్నారు. క్లబ్ అధ్యక్షులు కె.సన్యాసిరాజు, ఉపాధ్యక్షులు నరవరాంబాబు, గౌరవసభ్యుడిగా ఆర్.భరత్‌కుమార్ ఎన్నికయ్యారన్నారు.

బాలకృష్ణ సేవలు ఎనలేనివి..: ఎంపీ శ్రీభరత్

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 3: సినీ, రాజకీయ రంగాల్లో నందమూరి బాలకృష్ణ సేవలు ఎనలేనివని ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే రామకృష్ణబాబు, టీ డీపీ నగర అధ్యక్షుడు గండి బాబ్జీ అన్నారు. డాబాగార్డెన్స్ సరస్వతీ పార్కు జంక్షన్ వద్ద మంగళవారం సాయంత్రం బాలకృష్ణ 50 సినీ వసంతాల వేడుకలను నిర్వహించారు. అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ సినిమాల్లో అనేక విభిన్నపాత్రల్లో బాలకృష్ణ నటించి ప్రేక్షకులను మెప్పించారన్నారు. రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఆయన భవిష్యత్తులో ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు. అతిథులను నిర్మాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాళ్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



వేడుకలో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే రామకృష్ణబాబు, గండి బాబ్జీ

గంగమ్మతల్లికి పూజలు

మహరాణిపేట, సెప్టెంబరు 3: ప్రకృతి వైపరీత్యాలనుంచి మత్స్యకారులకు రక్షించాలని కోరుతూ ఫిషింగ్ హార్బర్ వద్ద మంగళవారం గంగమ్మతల్లికి విశేష పూజలు నిర్వహించారు. మంగళవారం టీడీపీ నాయకుడు, మరబోట్ల యజమానుల సంఘం నాయకుడు మన్నెం బాలాజీ ఆధ్వర్యంలో ఆలయ పూజారితో సముద్రుడికి మహిళలు పూజలు చేశారు. మత్స్యకారులు సురక్షితంగా ఉండాలని గంగమ్మతల్లికి పసుపు, కుంకుమలో అర్చనలు చేశారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవటంతో ఫిషింగ్ హార్బర్ కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో మరపడవల యజమానులు మన్నెం బంగారమ్మ, యాగ శ్రీనివాస్, ఎస్. రాము, పెద్ద ఎత్తున మత్స్యకారులు పాల్గొన్నారు.

వరద బాధితులకు పులిహోర ప్యాకెట్లు

సింహాచలం, సెప్టెంబరు 3: విజయవాడలోని వరద బాధితులకు అండగా సింహాచల దేవస్థానం తన వంతుగా వరాహలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం అండగా నిలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవస్థానం ఈవో సింగాల శ్రీనివాసమూర్తి స్వచ్ఛంద సేవకుల సహకారంతో పాటు సిబ్బందిని అప్రమత్తం చేసి తయారు చేసిన పులిహోర ప్యాకెట్లను రెండు రోజులుగా పంపిస్తున్నారు. రోజుకు 10వేల చొప్పున మొత్తం ఇప్పటివరకు 20వేల ప్యాకెట్లను విజయవాడకు దేవస్థానానికి చెందిన వాహనంలో తరలించారు. పులిహోర తయారీ, విజయవాడకు తరలించటంలో దేవస్థానం కార్యనిర్వాహక ఇంజినీర్లు శ్రీనివాసరాజు, రాంబాబు, డీఈఈ డీవీఎస్ రామరాజు (హరి), ఏఈఓ ఎన్. ఆనందకుమార్, ఇన్‌చార్జి ఏఈఓ పిళ్లా శ్రీనివాసరావు, పర్యవేక్షణాధికారి పాలూరి నరసింగరావు, ట్రాన్స్‌పోర్టు విభాగపు అధికారి గోవర్ధన్ సహకరిస్తున్నారు.

అక్షయ ఫౌండేషన్ నుంచి ...

కంచరపాలెం : జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అక్షయ ఫౌండేషన్, టచ్ స్టోన్ చారిటీస్ ఆధ్వర్యంలో 30 వేల పులిహోర ప్యాకెట్లను విజయవాడ వరదబాధితుల కోసం మంగళవారం పంపించారు. కంచరపాలెం ఫౌండేషన్ నుంచి 20వేల ప్యాకెట్లు, గంభీరం నుంచి మరో 10వేల ప్యాకెట్లు ప్రత్యేక వాహనం ద్వారా విజయవాడ తరలించారు. ఈ కార్యక్రమంలో ప్యాకెట్ల తయారీలో పాల్గొన్న వలంటీర్స్, హరే కృష్ణ భక్తులకు ఫౌండేషన్ పెద్దలు నిష్కించిన భక్తదాస, టచ్ స్టోన్ చారిటీస్ శ్రీయదురాజా దాస ధన్యవాదాలు తెలిపారు.



విజయవాడలో పర్యటిస్తున్న జేసీ



అక్షయఫౌండేషన్ ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్ల తయారీలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

వరద బాధితుల సహాయ కార్యక్రమాల్లో జేసీ

డాబాగార్డెన్స్: విజయవాడలో వరద బాధితుల సహాయ కార్యక్రమాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ మయ్యూర్ అశోక్ పాల్గొన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆదేశాలతో అక్కడి పలు ప్రాంతాలను పరిశీలించారు. వరద బాధితులకు అవసరాలను గుర్తించారు. బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తోడుగా ఉంటుందని తెలిపారు.

'పోర్టు సమస్య పరిష్కరించే వరకు అధికారుల బదిలీ ఆపాలి'



మాట్లాడుతున్న నిర్వాసిత ఉద్యోగ సంఘ ప్రతినిధులు

మహరాణిపేట, సెప్టెంబరు 3: తమ సమస్యల పరిష్కారమయ్యే వరకు నిష్పక్షపాతంగా పనిచేసిన పోలీసు అధికారులను బదిలీ చేయవద్దని అదానీ గంగవరం పోర్టు నిర్వాసిత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సంఘం సభ్యులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గంగవరం పోర్టు వస్తే గంగవరం, దిబ్బపాలెంలకు చెందిన యువతకు మేలు జరుగుతుందని ఆశపడి సుమారు 1800 ఎకరాల భూమి ఇచ్చామన్నారు. పోర్టు ఏర్పాటైన తర్వాత ఈ గ్రామాల్లోని కేవలం 600 మందికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చారన్నారు. అవి కూడా చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు వివరించారు. దీనిపై అనేక పోరాటాలు చేసినట్టు చెప్పారు. సెటిల్‌మెంట్ కింద పోర్టు, రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో ఒప్పందం కుదిరిందన్నారు. అయినా, యాజమాన్యంనుంచి పూర్తి పరిహారం రాలేదని వాపోయారు. ఈ స్థితిలో పోర్టు యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్న అధికారులను బదిలీ చేస్తే సమస్య మళ్లీ తొలుతకు వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్య తెలిసిన అధికారులైతేనే పరిష్కారం లభిస్తుందని, అధికారుల బదిలీ ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, గంటిపిల్లి అమ్మోరు, కదిరి సత్తయ్య, సత్యారావు, సభ్యులు పాల్గొన్నారు.

నేడు మరికొన్ని రైళ్లు రద్దు

విశాఖపట్నం, సెప్టెంబరు 3: భారీ వర్షాలతో జత రేక్‌లు అందుబాటులో లేక 4న (బుధవారం) విశాఖ-సికింద్రాబాద్ మధ్య రాకపోకలు సాగించే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు కొన్ని రైళ్లను రద్దు చేశారు. 4న (బుధవారం) విశాఖ-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (20708), విశాఖ-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (20833)), నాందేడు-విశాఖ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (20812), పాండిచ్చేరి-హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (12868), సికింద్రాబాద్-విశాఖ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (20707), సికింద్రాబాద్-విశాఖ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (20834) రద్దు చేశారు. కాగా, మూడు రోజులుగా రైళ్ల రద్దుతో ఒరిజినేటింగ్ స్టేషన్లలో జత రేక్‌లు నిలిచిపోవడంతో మంగళవారం (3న) విశాఖ-నాందేడు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (20811), నాందేడు-సంబల్‌పూర్ నాగావళి ఎక్స్‌ప్రెస్ (20810), చెన్నై సెంట్రల్-హౌరా మెయిల్ ఎక్స్‌ప్రెస్ (12840), చెన్నై సెంట్రల్-విశాఖ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (22870), హౌరా-సికింద్రాబాద్ ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్ (12703), గుంటూరు-విశాఖ ఉదయ్ ఎక్స్‌ప్రెస్ (22702), కడప/తిరుపతి-విశాఖతిరుమల ఎక్స్‌ప్రెస్‌లు రద్దు చేయాల్సి వచ్చినట్టు ఆయన తెలిపారు.

రైల్వే ఉద్యోగి అదృశ్యం

కంచరపాలెం,సెప్టెంబరు 3 : పదోన్నతి వచ్చి చెప్పి ఇంటి నుంచి వెళ్లిన రైల్వే ఉద్యోగి అదృశ్యమైన సంఘటన కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలివి.. తాటిచెట్లపాలెం రైల్వే క్వార్టర్స్‌లో నివాశముంటున్న యలగాడ సీతయ్య (53), స్థానిక రైల్వేలో కోచింగ్ కాంప్లెక్స్‌లో గ్రేడ్-2 ఫిట్టర్‌గా పనిచేస్తున్నాడు.తనకు పదోన్నతి వచ్చిందని రాయగడ బదిలీ అయినట్టు భార్యతో చెప్పి గత నెల 12న ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన తిరిగిరాలేదు. ఫోన్ చేస్తే స్పందించకపోవడంతో భార్య గౌరి పలుచోట్ల వాకబు చేశారు. ఫలితంలేకపోవడంతో మంగళవారం ఫిర్యాదు చేశారు. సీఐ భాస్కరరావు నేతృత్వంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణకుమారి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో ముగిసిన శ్రావణమాసోత్సవాలు

జగదాంబ కూడ లి, సెప్టెంబరు 3: వన్‌టౌన్‌లోని కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో గత నెలరోజులుగా నిర్వహించిన శ్రావణమాసోత్సవ ప్రత్యేక పూజలు ముగిశాయి. చివరి రోజైన మంగళవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక హోమం, కుంకుమ పూజలను ఈవో శ్రీనివాసులు రెడ్డి, జేఈవో వి. రాంబాబు ఆధ్వర్యంలో అర్చకులు నిర్వహించారు. శ్రావణలక్ష్మిగా కనకమహాలక్ష్మి గత నెలరోజులుగా భక్తులతో ప్రత్యేకంగా పూజలందుకున్నారు. సామూహిక కుంకుమపూజలతోపాటు ఐశ్వర్యాలు సమకూర్చే హోమాలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకున్నారు. నిత్య పూజల్లో భాగంగా అష్టదళపద్మారాధన, 108 స్వర్ణపుష్పాలతో అమ్మవారిని అలంకరించి పూజలు జరిపారు.

108 వాహనాల నిర్వహణలో జాగ్రత్త


సీతంపేట, సెప్టెంబరు 3: వర్షా కాలమైనందున 108 వాహనాలను శుభ్రంగా ఉంచాలని ఆరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ సంస్థ సిబ్బంది సూచించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో 108 వాహనాలు 52, 102 వాహనాలు 67, 104 వాహనాలు 79 ఉన్నాయన్నారు. ఆయా వాహనాల సిబ్బందిని డీఎంహెచ్‌వో కార్యాలయంలో హెచ్ఒ ఫ్లీట్ తేజ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎం త్రినాధరావు, 108 సిటీ కోఆర్డినేటర్ సురేష్, 104 డిఎం అచ్యుతరావు, 102 కో ఆర్డినేటర్ శేఖర్, అనకాపల్లి జిల్లా ప్రతినిధి నాగేశ్వరరావు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

దుర్గాలమ్మ గుడి హుండీ ఆదాయం రూ. 12 లక్షలు

పూర్ణామార్కెట్, సెప్టెంబరు 3: పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ గుడి హుండీలను మంగళవారం ఆలయ ఈవో శేఖర్‌బాబు ఆధ్వర్యంలో లెక్కించారు. ఐదు నెలలకు గాను రూ. 12 లక్షలు, బంగారం, వెండి వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో 35 వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరావు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రూయిజ్ పర్యాటకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

విశాఖపట్నం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టులో నిర్మించిన క్రూయిజ్ టెర్మినల్ ద్వారా వచ్చే అంతర్జాతీయ పర్యాటకులకు పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతులు సమకూర్చాలని పోర్టు అధికారులు కోరారు. పోర్టు సమావేశ మందిరంలో వివిధ వర్గాలతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. క్రూయిజ్ టెర్మినల్ ప్రత్యేకతలు వివరించి, ఇక్కడికి వచ్చే అంతర్జాతీయ పర్యాటకులకు ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించాలని కోరారు. పర్యాటక రంగంలో ఉన్నవారు పోర్టుతో కలిసి పనిచేస్తే విశాఖ నగరంతో పాటు పర్యాటక ప్రాంతాలన్నీ అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ సమావేశంలో ఏపీ పర్యాటక శాఖ రీజనల్ డైరక్టర్ శ్రీనివాస ఫణి, పోర్టు అధికారులు, టూర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



సమావేశంలో పోర్టు, ఇతర శాఖల అధికారులు

వీఎంఆర్‌ఏ భూములు సంరక్షించాలి: కమిషనర్

విశాఖపట్నం, సెప్టెంబరు 3: వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ మంగళవారం కొత్తవలస, నిడిగట్టు, కాపులుప్పాడ, పరదేశిపాలెం, తదితర గ్రామాల్లో క్షేత్రస్థాయిపర్యటన జరిపారు. సంస్థకు సంబంధించిన భూములను పరిశీలించారు. ఈ భూములన్నింటికీ ఫెన్సింగ్ వేసి సంరక్షించాలని అధికారులను ఆదేశించారు. న్యాయపరమైన ఇబ్బందులను అధిగమించాలని కోరారు. కాపులుప్పాడలో ఉన్న చెరువు పునరుద్ధరణకు గలఅవకాశాలపై రెవెన్యూ అధికారులతో చర్చించారు. ఈ పర్యటనలో ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, చీఫ్ అర్బన్ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ప్రధాన ఇంజినీరు భవానీ శంకర్, ఎస్ఈ బలరామరాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడ తరలివెళ్లిన విశాఖ అధికారులు

» వరద ప్రాంతాల్లో ఈపీడీసీఎల్, జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ, రెవెన్యూ సిబ్బంది సహాయక చర్యలు

విశాఖపట్నం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వరద బాధిత సహాయక చర్యల్లో పాల్గొనడానికి విశాఖపట్నం నుంచి వివిధ ప్రభుత్వ సంస్థలకు చెందిన అధికారులు, సిబ్బంది తరలి వెళ్లారు. వర్షాల కారణంగా నాలుగు రోజులుగా నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడానికి ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ సారథ్యంలో 600 మంది ఇంజనీర్లు, లైన్‌మెన్లు వెళ్లారు. జీవీఎంసీ నుంచి కమిషనర్ సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో 1,500 పారిశుధ్య కార్మికులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వెళ్లారు. అలాగే ఉత్తరాంధ్రాలో అన్ని మునిసిపాలిటీల నుంచి సిబ్బందిని తీసుకొని వీఎంఆర్‌డీఏ జాయింట్ కమిషనర్ రవీంద్ర బయలుదేరి వెళ్లారు. వారు కూడా అక్కడ సహాయక చర్యలు చేపడతారు. సిబ్బందికి మార్గదర్శనం చేయడానికి జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ వెళ్లారు. అక్షయపాత్ర, గీతం విద్యా సంస్థలు ఆహార పొట్లాలు విజయవాడకు పంపించాయి. అలాగే రుషికొండలో స్కూబా డైవింగ్ నిర్వహించే బలరామునాయుడు బృందం కయాకింగ్ బోట్లను వేసుకొని విజయవాడ వెళ్లి వరద నీటిలో ఉన్న వారిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. మానవతా దృక్పథంతో ఎవరికి తోచిన సాయం వారు చేస్తున్నారు.

మహా విలీనం?

... 5వ పేజీ తరువాయి

లేకుండా చర్యలు తీసుకుంటామని, ఉపాధి పథకంపై కూడా మాట్లాడతానని చెప్పినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో నాయకులంతా జీవీఎంసీలో విలీనానికి అంగీకారం తెలిపారు. ఆనందపురం మండలంలోని 26 పంచాయతీలు, పద్మనాభం మండలంలో 22, భీమిలి మండలంలో 16...మొత్తం 64 పంచాయతీలను జీవీఎంసీలో విలీనం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం.ఈ సమావేశంలో భీమిలి మండల టీడీపీ నాయకులు దంతులూరి అప్పల నరసింహరాజు, గాడు వెంకటప్పడు, యరబాల అనిల్‌ప్రసాద్, శరగడ అప్పారావు, అల్లు చిన్నయ్య, గాడు తాతినాయుడు, సంకురుభుక్త ప్రకాష్, గరికిన పరశురాం, ఆనందపురం మండలానికి చెందిన నాయకులు గండ్రెడ్డి స్వామినాయుడు, బీఆర్‌బీ నాయుడు, మహంతి శివాజీ, తాట్రాజు అప్పారావు, బమ్మిడి సూర్యనారాయణ, కాకర వెంకటరమణ, పద్మనాభం మండల నాయకులు కోరాడ రమణ, కణిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్‌కుమార్, దంతులూరి గోపిబాబు, రాచకొండ అప్పల నర్సింహమూర్తి, కురిమిన లీలావతి, పెంట పావని, మజ్జి నందీశ్వరరావు, గొర్రిపోటు ఎర్రునాయుడు, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, జనసేన నాయకులు శాకరి శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు కంటుభుక్త రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

చెత్త పన్ను రద్దు?

... 5వ పేజీ తరువాయి

కూటమి నేతలు, అభ్యర్థులు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. కూటమి అధికారంలో వచ్చిన తర్వాత యూజర్ చార్జీలు వసూలును జీవీఎంసీ అధికారులు పూర్తిగా నిలిపివేశారు. అయితే ఈ విషయం అధికారికంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేందుకు ఈనెల పదో తేదీన జరిగే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేయాలని కూటమి ప్రజా ప్రతినిధులతోపాటు కార్పొరేటర్లు నిర్ణయించినట్టు తెలిసింది. కూటమి నేతలు ఇంకా ప్రకటన చేయనప్పటికీ యూజర్ చార్జీలు రద్దు కోసం జీవీఎంసీ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

బీచ్ రోడ్డులో హెలికాప్టర్ మ్యూజియం

... 5వ పేజీ తరువాయి

ఉపయోగించేవారు. దీని సర్వీసు పూర్తి కావడంతో డీ కమిషనింగ్ చేసి ఆ స్థానంలో సీ కింగ్స్ హెలికాప్టర్లను జలాశ్వకు అనుసంధానం చేశారు. విశాఖపట్నంలో ఏటా డిసెంబరులో నిర్వహించే నేవీడే కార్యక్రమాల్లో కమెండోలు తాళ్ల ద్వారా సముద్రంలో దిగి బాధితులను రక్షించడానికి ఈ యుహెచ్-3 హెచ్ హెలికాప్టర్‌నే వినియోగించేవారు. అది ఇప్పుడు మ్యూజియంగా మారబోతున్నది.

విమానానికి బాంబు బెదిరింపు

... 5వ పేజీ తరువాయి


అనుసరించి విమానాన్ని తనిఖీ చేసి ఎటువంటి అపాయం లేదని నిర్ధారించుకున్న తరువాత తిరిగి ఢిల్లీ పంపించడానికి అనుమతించారు. ఈ క్రమంలో రాత్రి 8.55 గంటలకు విశాఖ నుంచి ఢిల్లీ బయలుదేరాల్సిన విమానం 11.45 గంటల వరకూ విశాఖ విమానాశ్రయంలో నిలిచిపోయింది. ఈ విమానం రాత్రి 12.30 గంటలకు బయలుదేరే అవకాశం ఉందని తెలిసింది. ఇదిలావుండగా బెదిరింపు కాల్‌పై ఢిల్లీ పోలీసులకు అక్కడి విమానాశ్రయ అధికారులు ఫిర్యాదు చేయడంతో ఆగంతకుడి గాలిస్తున్నట్టు తెలిసింది. కాగా ఇదే విమానంలో ఎంపీ పురందేశ్వరి ఢిల్లీ నుంచి విశాఖ చేరుకున్నారు.

విద్యా సమాఖ్య కేంద్రం మూత

... 5వ పేజీ తరువాయి

కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను రెండు రోజుల క్రితం మూసివేశారు. అక్కడ పని చేసే టీచర్లు సంబంధిత పాఠశాలల్లో చేరారని డీఈవో చంద్రకళ తెలిపారు. త్వరలో మినీ కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వం మాదిరిగా మినీ సెంటర్లలో టీచర్లను కాకుండా బోధనేతర సిబ్బందిని నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.







పసాద్‌ను సత్కరించి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

పదోన్నతి పొందిన సబ్ రిజిస్ట్రార్‌కు ఘన సన్మానం

పెందుర్తి, సెప్టెంబరు 3: పెందుర్తి సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న జీఎస్‌వీ ప్రసాద్‌కు గ్రేడ్-1 అధికారిగా పదోన్నతి లభించినందున కార్యాలయ పరిధిలోని దస్తావేజు లేఖర్లు అభినందన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంఘ ఉపాధ్యక్షుడు బలగ చిన్నారావు, సహాయక కార్యదర్శి పెంటకోట శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో చిన ముషిడివాడలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రసాద్‌కు దుశ్శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ దస్తావేజు లేఖరి పితాని నాగరాజు, పి.సురేశ్‌కుమార్, జి.శర్మ, జి.శంకర్, సోమేశ్, ఎం.శ్రీనివాస్, డి.సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు పటిష్ట చర్యలు

అగనంపూడి, సెప్టెంబరు 3: శివారు ప్రాంతాల్లో గల నివాసాలకు తాగునీటిని సరఫరా చేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టినట్టు 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పేర్కొన్నారు. వార్డు పరిధిలో జీవీఎంసీ నిధులతో చేపట్టిన తాగునీటి పైపు లైన్ల ఏర్పాటు పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రాంతాల్లోని ప్రజలకు తాగునీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో ఈ పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో తాగునీటి సరఫరా విభాగం అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చింతలలోవలో ఉచిత వైద్య శిబిరం

సింధియా, సెప్టెంబర్ 3: జీవీఎంసీ 63వ వార్డు చింతలలోవలో గల టీడీపీ కార్యాలయంలో మంగళవారం హోమీబాబా కేన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ గల్లా చిన్నా మాట్లాడుతూ ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు. కేన్సర్ పట్ల అందరూ అవగాహన కలిగివుండి వైద్యుల సలహాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు గుడేల కృష్ణ, జెర్రిపోతుల నరసింగరావు, పుక్కల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చెస్ బోర్డులు పంపిణీ

మల్కాపురం, సెప్టెంబరు 3: శ్రీహరిపురం జీవీఎంసీ ఉన్నత, ప్రాథమిక పాఠశాల, గుల్లలపాలెం, ములగాడ పాఠశాలల్లోని విద్యార్థులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో చెస్ బోర్డులు, పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్థంగా సేవలందించాలనే ఉద్దేశంతోనే ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని సుమారు 270 మంది విద్యార్థులకు చెస్ బోర్డులు, పుస్తకాలను అందజేశామని పేర్కొన్నారు. కార్యక్ర మంలో నాయకులు ముప్పిన ధర్మేంద్ర, అంగ దుర్గాప్రశాంతి, పి.రామకృష్ణ, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

52వ వార్డులో గణబాబు పర్యటన

ఎన్.ఎ.డి.జంక్షన్, సెప్టెంబరు 3: గ్రేటర్ 52వ వార్డు పరిధిలో లోతట్టు ప్రాంతమైన సంజీవయ్య కాలనీలో మంగళవారం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పి.గణబాబు పర్యటించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పొంగిన కాలువలు, గెడ్డలను ఆయన పరిశీలించారు. ఇక్కడ తాగునీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని కాలనీవాసులు చెప్పడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని గణబాబు అధికారులకు ఆదేశించారు. అలాగే కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలన్నారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నాయకులు శరత్‌చంద్ర, వైటీఆర్, పాల శ్రీను, కోటాని ఈశ్వరరావు, తదితరులు ఉన్నారు.

సినిమా గైడ్

- **సరిపోదా శనివారం :** జగదాంబ, సంగం, కామేశ్వరి, శ్రీరామ, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), కన్య-12 (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)
- **మారుతీనగర్ సుబ్రహ్మణ్యం :** శ్రీకన్య, మెలోడి, నటరాజ్ (పెందుర్తి), లక్ష్మీకాంత్ (గాజువాక)
- **ఆయ్ :** రమాదేవి, వెంకటేశ్వర-2, కిన్నెర, శ్రీనరసింహ (గోపాలపట్నం), శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), హెవెన్-3 (గాజువాక), రాములమ్మ (తగరపువలస)
- **కమిటీ కుర్రోళ్ళు :** శరత్, శ్రీవెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్ (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **డిమోంటీ కోలనీ-2 :** శ్రీరామ, మెలోడి, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), లక్ష్మీకాంత్ (గాజువాక)
- **తంగలాన్ :** శారద, నటరాజ్ (పెందుర్తి), లక్ష్మీకాంత్ (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 48, టమాటా 27, వంకాయలు (తెలుపు) 30, వంకాయలు (నలుపు) 34, బెండకాయలు 30, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 22, బీరకాయలు 36, ఆనపకాయ 16, కాలీఫ్లవర్ 36, క్యాబేజీ 22, క్యారెట్ 30, దొండకాయలు 32, బంగాళదుంపలు 29, అరటికాయ (పెద్దది) 8, అల్లం (పాతది) 110, మునక్కాడలు (కిలో) 42, బరబాటి 38, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 100, గోరుచిక్కుడు 34, దోసకాయలు 26, వెల్లుల్లి (పెద్దవి) 280, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 98, పొటల్స్ 38, కీరదోస 32, క్యాప్సికమ్ 58, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 40, చిలగడదుంపలు 48, కంద 58, దేముడుచిక్కుడు 62, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 5, పాలకూర (కట్ట) 5, తోటకూర (కట్ట) 5, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 28, మామిడి అల్లం 70, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	515
విజయనగరం	519
శ్రీకాకుళం	519

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	-- 91
ఫారం ధర	-- 111
విత్ స్కిన్	-- 192
స్కిన్‌లెస్	-- 202



గాజువాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యుడు, పక్కన వైద్యం కోసం బారులుతీరిన ప్రజలు

విజృంభిస్తున్న జ్వరాలు

- ఇంటికొకరు లేదా ఇద్దరు జ్వరపీడితులే..
- వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులే కారణమంటున్న వైద్యులు
- కిటకిటలాడుతున్న ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు

గాజువాక, సెప్టెంబరు 3: పారిశ్రామిక ప్రాంతంలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఇంటికొకరు లేదా ఇద్దరు జ్వరాలతో బాధపడుతున్నారు. జ్వర పీడితులతో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. గాజువాకతో పాటు నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రతిరోజూ సుమారు 200 నుంచి 300 ఓపీ నమోదవుతోంది. ఇటీవల తెరిపివ్వకుండా కురిసిన వర్షాలకు ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో జ్వరాలు ప్రబలినట్టు వైద్యులు చెబుతున్నారు. వర్షాలకు ఎక్కడికక్కడ లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండడం, దోమల బెడద అధికం కావడంతో జ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ నేపథ్యంలో వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలను వివరిస్తున్నారు. ఇళ్ల పరిసరాల్లో, ఫ్రిడ్జిల వెనక, మొక్కల కుండీలు, తదితర చోట్ల నీరు నిల్వ లేకుండా చూసుకుంటే దోమల తీవ్రత తగ్గుతాయని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అయినప్పటికీ అత్యధిక శాతం మంది ప్రజలు వైద్య సిబ్బంది సూచించిన నిబంధనలను పాటించకపోవడంతో రోగాల బారినపడుతున్నారు. కాగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులతో పాటు పూర్తి స్థాయిలో మందులు అందుబాటులో ఉండడంతో రోగులకు వైద్య సేవలు సంతృప్తికరంగానే అందుతున్నాయని చెప్పవచ్చు.



రోగులకు టెస్టులు చేస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

-డాక్టర్ సుధాకర్, గాజువాక పీహెచ్‌సీ వైద్యాధికారి



భారీ వర్షాలతో పాటు వాతావరణంలో చోటుచేసుకున్న మార్పుల వల్ల చాలామంది జ్వరాల బారిన పడుతున్నారు. అందువల్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. జ్వరం వచ్చిన వెంటనే ఆస్పత్రికి వస్తే తక్షణమే వైద్య సేవలందిస్తాం. అవసరమైతే రక్త పరీక్షలు కూడా చేసి మందులు ఇస్తాం. జ్వరాలు ప్రబలకుండా వైద్య సిబ్బంది కూడా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నందున అందరూ సద్వినియోగం చేసుకోవాలి.

తెలుగు భాషాభివృద్ధికి పెద్దపీట

పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు

గోపాలపట్నం, సెప్టెంబరు 3: తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. డీఈవో ఎల్.చంద్రకళ అధ్య క్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గణబాబు హాజరై మాట్లాడారు. తెలుగు భాష కోసం ఉద్యమకర్త గిడుగు వెంకట రామమూర్తి చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. తెలుగు వచనాన్ని వాడుక భాషలోకి తీసుకువచ్చి, భాషను సరళం చేసిన ఘనత గిడుగు రామమూర్తికే దక్కుతుందన్నారు. మాతృభాషకు ప్రాధాన్యతనిస్తూ విద్యా బోధన చేయడం వల్ల విద్యార్థులను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దవచ్చన్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ మాట్లాడుతూ అమ్మదనం నిండిన కమ్మనైన భాష తెలుగు అని అన్నారు. ఇతర భాషలను నేర్చుకోవడం ఎంత అవశ్యమైనా మాతృ భాషకు ప్రాధాన్యం తగ్గకుండా చూడాలన్నారు. పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ బి.విజయభాస్కర్ మాట్లాడుతూ వ్యవహారిక భాష ఉద్యమకర్త గిడుగు వెంకట రామమూర్తి తెలుగు భాష కోసం చేసిన కృషి వల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. తెలుగు భాషను ప్రోత్సహించడం, అభివృద్ధి చేయడం ప్రతిఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. అలాగే పలువురు అతిథులు తెలుగు భాష ప్రాముఖ్యత, విశిష్టతపై ప్రసంగించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా పద్య పఠన, వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తొలుత గిడుగు వెంకటరామమూర్తి చిత్రపటానికి ముఖ్య అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, ఎంఈవోలు సోమేశ్వరరావు, దివాకర్, పాఠశాల హెచ్ఎం వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.



గిడుగు రామమూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గణబాబు, తదితరులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కలెక్టర్ హరేంధిరప్రసాద్

విశాఖపట్నం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వ్యాధుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖ అధికారులకు అందించాలని కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల ప్రతినిధులతో మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, తదితర వ్యాధులతో ఆస్పత్రుల్లో చేరే వారి నుంచి అధిక ఫీజులు వసూలు చేయరాదన్నారు.

ఆస్పత్రుల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన పత్రాలన్నీ క్రమం తప్పకుండా అప్‌డేట్ చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు, ప్రసవాల వివరాలను ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖ కార్యాలయానికి అందించాలన్నారు. ప్రతి ఆస్పత్రి తప్పనిసరిగా ఫైర్, ఎలక్ట్రిసిటీ ఆడిట్, మాక్ డ్రిల్ నిర్వహించాలన్నారు. ఎన్‌టీఆర్ వైద్య సేవ గుర్తింపు కలిగిన ప్రైవేటు ఆస్పత్రులు అదనంగా డబ్బు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-2002 ప్రకారం ఆస్పత్రులు నమోదు చేయించుకోవాలన్నారు. పీసీపీఎన్ డీటీ యాక్ట్ ప్రకారం అన్ని అల్ట్రాసౌండ్ కేంద్రాలు నమోదు చేయించు కోవాలన్నారు. ఆయా కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు, డెమో నాగేశ్వరరావు, ప్రైవేటు ఆస్పత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

60వ వార్డులో ఏడీసీ పర్యటన

మల్కాపురం: వర్షాల నేపథ్యంలో జ్వరాలు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలందరూ ఎంతో అప్రమత్తంగా ఉండాలని జీవీఎంసీ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ రమణమూర్తి సూచించారు. 60వ వార్డు జనతాకాలనీలో ఆయన పర్యటించారు. పలువురు జ్వరపీడితులను పరామర్శించి, అందరికీ సంపూర్ణమైన వైద్య సేవలందించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ప్రజలందరూ తమ ఇళ్ల పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. పారిశుధ్య సిబ్బందికి తడి, పొడి, మెడికల్ చెత్తలను వేర్వేరుగా ఇవ్వాలని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చే ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ఏడీసీ వెంట మల్కాపురం ఏరియా మలేరియా ఇన్‌స్పెక్టర్ రవికుమార్, తదితరులు ఉన్నారు.

ఆటోనగర్‌లో ప్రారంభమైన ఫ్లైఓవర్ వంతెన పనులు

ఆటోనగర్, సెప్టెంబరు 3: ఆటోనగర్ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్న డీ-బ్లాక్‌లోని చుక్కవానిపాలెం రైల్వే క్రాసింగ్ గేటు స్థానంలో ఫ్లైఓవర్ వంతెన నిర్మించాలన్న ప్రజల డిమాండ్ మేరకు సోమవారం నుంచి బ్రిడ్జి పనులను ప్రారంభించారు. సైట్ కార్యాలయం, సోయల్ టెస్టింగ్ పనులు నిర్వహించారు. ఇటీవల విద్యుత్ స్తంభాల మార్పుపై జిల్లా కలెక్టర్ సమక్షంలో విద్యుత్ శాఖ అధికారులకు, ఐలా అధికారులు, కమిటీ సభ్యుల మధ్య జరిగిన చర్చల్లో సమస్య పరిష్కామైంది. దీంతో ఈ బ్రిడ్జి మరో పది నెలల్లోగా అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఫ్లైఓవర్ వంతెన నిర్మాణం పూర్తయితే ఆటోనగర్‌లో వ్యాపార లావాదేవీలు, లోడింగ్, అన్‌లోడింగ్‌లు పుంజుకుంటాయని చెప్పవచ్చు. కళాశాలల విద్యార్థులు, కర్మాగారాల ఉద్యోగులు, కార్మికులు, వ్యాపారుల, పారిశ్రామికవేత్తలకు, పరిసర ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఈ బ్రిడ్జి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పవచ్చు. ఐలా చైర్మన్ రఘు, వైస్ చైర్మన్ కొల్లి ఈశ్వరరావు, రామకృష్ణరాజు పనులను పరిశీలించి సంతృప్తి హర్షం చేశారు. బ్రిడ్జి నిర్మాణంతో ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని పలువురు పారిశ్రామికవేత్తలు పేర్కొంటున్నారు. ఆర్ఎండ్‌బీ, నేషనల్ హైవేస్ అండ్ సీఆర్ఎఫ్ సేతు బంధన్ ప్రాజెక్టులో భాగంగా ఆటోనగర్‌లో ఫ్లైఓవర్ వంతెన పనులు జరుగుతున్నాయి.



కొనసాగుతున్న ఫ్లైఓవర్ వంతెన నిర్మాణ పనులు

దక్షిణ కొరియా సంస్థతో కలిసి గ్రీన్ వెసెల్ నిర్మాణం

షిప్‌యార్డు సీఎండీ హేమంత్ ఖత్రీ

మల్కాపురం, సెప్టెంబరు 3: పర్యావరణ పరిరక్షణలో భాగంగా దక్షిణ కొరియాకు చెందిన ఓ సంస్థతో గ్రీన్ వెసెల్ నిర్మాణాన్ని ఇండియాకు చెందిన లోటస్ వైర్‌లెస్ టెక్నాలజీ (ఎల్‌డబ్ల్యూటీ)తో కలిసి చేపడుతున్నట్టు షిప్‌యార్డు సీఎండీ హేమంత్ ఖత్రీ తెలిపారు. ఇందుకు సంబంధించి దక్షిణ కొరియాకు చెందిన విన్‌స్పెన్ కంపెనీ సీఈవోతో మంగళవారం షిప్‌యార్డులో ఎంవోయూ కుదుర్చుకుంది. ఈ సందర్భంగా హేమంత్ ఖత్రీ మాట్లాడుతూ దక్షణ కొరియా కంపెనీ భాగస్వామ్యం ద్వారా గ్రీన్ వెసెల్ నిర్మాణంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువస్తామన్నారు. ఎల్‌డబ్ల్యూటీ సీఎండీ మణిందర్‌సింగ్ మాట్లాడుతూ గ్రీన్‌వెసెల్ నిర్మాణం ద్వారా ఉత్తమమైన దక్షణ కొరియా ఇంజనీరింగ్ వ్యవస్థను భారత్‌కు తీసుకువస్తామన్నారు. దక్షిణ కొరియాకు చెందిన విన్‌స్పెన్ కంపెనీ సీఈవో మిస్టర్ లీ చిల్ హన్ మాట్లాడుతూ ఈ ఎంవోయూ భారత్, దక్షిణ కొరియా మధ్య స్నేహాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.



ఎంవోయూ పత్రాలు మార్చుకున్న ప్రతినిధులు

వినాయక చవితికి మట్టి ప్రతిమలనే వాడాలి

కూర్మన్నపాలెం, సెప్టెంబరు 3: పర్యావరణ హితం కోసం వినాయక చవితికి అందరూ మట్టి ప్రతిమలనే అందరూ వినియోగించాలని 87వ వార్డు తిరుమల నగర్‌లో మంగళవారం కాలనీవాసులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు నాగభూషణం, విశ్వేశ్వరరావులు మాట్లాడుతూ ఎకో వైజాగ్‌లో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు చవితికి మట్టి గణపతులను పూజించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో పర్యావరణానికి ప్రమాదమన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు పరమానందం, పరమేశ్వరరావు, సన్యాసిరావు, వసంతరెడ్డి తదితరులతో పాటు పలువురు చిన్నారులు పాల్గొన్నారు.

వీధి దీపాలకు మరమ్మతులు చేపట్టాలి

పెదగంట్యాడ, సెప్టెంబరు 3: జీవీఎంసీ 64వ వార్డు పరిధి యాతపాలెం కాలనీలో ఉన్న వీధి దీపాల్లో సగం మరమ్మతులకు గురయ్యాయి. గత 15 రోజులుగా ఇవి వెలగకపోవడంతో రాత్రిపూట తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధిలో నాలుగు లైట్లు ఉంటే ఒకటి లేదా రెండు మాత్రమే వెలుగుతున్నాయని, దీంతో రాత్రి వేళల్లో పలు వీధుల్లో చీకటి రాజ్యమేలుతుందని వాపోతున్నారు. దీంతో బయటకు వచ్చేందుకు చిన్నారులు, మహిళలు భీతిల్లుతున్నారు. ఈ అంశాన్ని టీడీపీ స్థానిక నాయకుడు సంపంగి సూరిబాబు జీవీఎంసీ వీధి దీపాల నిర్వహణా విభాగం అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేకుండా పోయింది. అధికారులు ఇప్పటికైనా స్పందించి వీధి దీపాలకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



పర్యావరణ పరిరక్షణ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపీ శ్రీభరత్

వ్యక్తిగత మార్పుతోనే సామాజిక చైతన్యం

'ఏక్ పేడ్ మాకే నామ్'లో ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత మార్పుతోనే సామాజిక చైతన్యం సాధ్యమవుతుందని ఎంపీ ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజ నీరింగ్ కళాశాల మైదానంలో 'ఏక్ పేడ్ మాకే నామ్' పేరుతో ఆయన మంగళవారం వెయ్యి మొక్కలు నాటే కార్య క్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏయూను డ్రగ్ ఫ్రీ, ర్యాగింగ్‌ఫ్రీ, ప్లాస్టిక్ ఫ్రీ, గ్రీన్ క్యాంపస్‌గా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు కృషిచేస్తున్న ఇన్‌చార్జి వీసీ ప్రొఫె సర్ జి.శశిభూషణరావును అభినందించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మానసిక ఒత్తిడిని ఎదుర్కొనేందుకు ఆరోగ్యకరమైన మార్గాలను అనుసరించాల న్నారు. సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ విశ్వవిద్యాలయాలను పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. కారణాలు ఏవైనా గత పాలకుల నిర్లక్ష్య ధోరణితో ఏయూ రాజకీయ వేదికగా మారిపోయిందన్నారు. వర్సిటీని మళ్లీ ఉన్నత శిఖరాన నిలబెట్టేలా కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. విద్యా వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ శశిభూషణరావు మాట్లాడుతూ వర్సిటీలో పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. డ్రగ్, ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్‌గా తీర్చిదిద్దేం దుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, పక్కాగా అమలు చేస్తామన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఈఎన్ ధనుంజయరావు వర్సిటీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు, మేధావులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఎన్.కిశోర్‌బాబు, ప్రిన్సిపాళ్లు, డీన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీతోపాటు వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు మొక్కలు నాటారు. డ్రగ్ ఫ్రీ, ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్‌గా రూపుదిద్దుతామనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారీగా మొక్కలు నాటారు.

వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన ఎస్‌డీసీ

వేపగుంట, సెప్టెంబరు 3: నాయుడుతోట గంగిరెడ్డి కాలనీలో అంగన్‌వాడీ, పాఠశాల అవసరాల కోసం కేటాయించిన స్థలం ఆక్రమణలపై మంగళవారం భూ పరిరక్షణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ టి.సీతారామమూర్తి ఈ స్థలాన్ని పరిశీలించి ఇరు వర్గాల నుంచి వివరాలు సేకరించారు. ఇక్కడి సర్వే నంబర్-75లో గతంలో అప్పటి కార్పొరేటర్ రాపర్తి శైలజ హయాంలో ఎరుకులు, జంగాల వారికి తహసీల్దార్ చేతుల మీదగా పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. ఇక్కడి కాలనీ అవసరాలకు అనుగుణంగా ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలకు ఉపయోగపడేలా వంటశాల ఏర్పాటుకు 300 గజాల స్థలాన్ని కేటాయించారు. కాగా ఏడాదిన్నరగా ఈ స్థలాన్ని కొంతమంది ఆక్రమణ చేసేందుకు యత్నిస్తున్నారు. దీనిపై హైకోర్టులో కేసు వేయడంతో ఈ వివాదంపై విచారణ చేపట్టి, నివేదిక ఇవ్వాలని చెప్పడంతో ఎస్‌డీసీ ఇక్కడకు వచ్చి వివరాలు సేకరించారు. ఆక్రమణదారులు తమకు ఇక్కడే స్థలం కేటాయించాలని ఎస్‌డీసీని కోరగా, మీవద్ద ఎటువంటి పత్రాలు లేనందున, మీ పేర్లపై ఎటువంటి స్థలం లేకుంటే వేరేచోట ప్రభుత్వ స్థలం కేటాయించేందుకు సిఫారసు చేస్తామని ఆయనన్నారు. స్థలానికి సంబంధించిన వివరాలను రాపర్తి శైలజ కూడా ఎస్‌డీసీకి వివరించారు. కార్యక్రమంలో పెందుర్తి తహసీల్దార్ వేణుగోపాల్, ఆర్ఐ సాయి, తదితరులు పాల్గొన్నారు.



వివరాలు సేకరిస్తున్న ఎస్‌డీసీ సీతారామమూర్తి

వరద సహాయక చర్యలకు 40 ఆర్టీసీ బస్సులు

ద్వారకాబస్‌స్టేషన్, సెప్టెంబరు 3: విజయవాడ, గుంటూరులో సంభవించిన వరద సహాయక చర్యల్లో పాల్గొనే వారి రవాణాకు వీలుగా ఆర్టీసీ విశాఖ రీజియన్ నుంచి 40 బస్సులను పంపినట్టు అధికారులు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్యం క్షీణించి, రహదారులు చిత్తడిగా మారాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రజారోగ్యశాఖ శానిటేషన్ సిబ్బందిని వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జీవీఎంసీ నుంచి సిబ్బందిని తరలించేందుకు 35 బస్సులు సమకూర్చారు. ఇవి బుధవారం ఉదయం జీవీఎంసీ కార్యాలయం నుంచి బయలుదేరుతాయి. కాగా ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు ఈఆర్ పోలీసులను తరలించేందుకు మరో ఐదు బస్సులు సమకూర్చగా అవి మంగళవారం వెళ్లాయి. సిబ్బందిని విజయవాడలో దింపి, బస్సులు వెనక్కు వస్తాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

వారంలో 3 రోజులు శ్రీవారి ప్రసాదం విక్రయాలు

విశాఖపట్నం, సెప్టెంబరు 3: రుషికొండలోని శ్రీమహాలక్ష్మి గోదాదేవి సహిత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఇకపై వారంలో మూడు రోజులు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదం లడ్డూ విక్రయాలు నిర్వహిస్తామని ఏఈవో జగన్మోహనాచార్యులు తెలిపారు. ప్రతి గురు, శుక్ర శనివారాల్లో భక్తులు లడ్డూ ప్రసాదాన్ని కొనుగోలు చేయవచ్చన్నారు. ప్రస్తుతం నెలలో రెండో శనివారం మాత్రమే విక్రయాలు నిర్వహిస్తున్నామని, భక్తుల కోరిక మేరకు మూడు రోజులు కొనసాగించేలా చర్యలు తీసుకున్నామన్నారు.

మేహాద్రిగెడ్డ గేట్ల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి: ఎమ్మెల్యే పంచకర్ల

పెందుర్తి, సెప్టెంబరు 3: మేహాద్రిగెడ్డ రిజర్వాయర్ గేట్ల పునర్నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు జీవీఎంసీ కమిషనర్‌కు పంపత్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం జీవీఎంసీ కార్యాలయంలో కమిషనర్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెందుర్తి నియోజవర్గ పరిధిలోని జీవీఎంసీ విలీన వార్డుల్లో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. నగరవాసుల దాహార్తిని తీర్చే మేహాద్రిగెడ్డ జలాశయం భద్రత ఆందోళనకరంగా కమిషనర్‌కు వివరించారు. అందువల్ల రిజర్వాయర్ దుస్థితి, గేట్ల భద్రతపై దృష్టిసారించాల్సిన అవసరం ఉందన్నారు. రిజర్వాయర్ 1, 5 నంబర్ గేట్లు పైకి లేవలేని స్థితిలో ఉన్నాయని పంచకర్ల పేర్కొన్నారు. అందువల్ల గేట్ల పునర్నిర్మాణం, భద్రత కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే వార్డుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు.



కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పంచకర్ల

దండన లేకుండా విద్యా బోధన సాగాలి

వేపగుంట, సెప్టెంబరు 3: జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులపై బెత్తంతో దండన లేకుండా విద్యా బోధన సాగేలా యాజమాన్యాలు చర్యలు చేపట్టాలని బాలల హక్కుల కమిషన్ సభ్యుడు గొండు సీతారామ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును ఛిద్రం చేసే డ్రగ్స్ నివారణ, బాలల హక్కుల రక్షణపై ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు, హెచ్ఎంలకు వేపగుంట సమీపంలోని బాలాజీ హైపీల్స్ స్కూల్‌లో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులపై శారీరక దాడులు, దండనలను రూపుమాపేందుకు గ్రామ స్థాయి నుంచే చర్యలు చేపట్టేందుకు బాలల హక్కుల కమిషన్ కృషి చేస్తుందన్నారు. గ్రీన్ వ్యాలీ ఫౌండేషన్ చైర్మన్ ఉమారాజ్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో బాలల హక్కులు, వాటి పరిరక్షణ, తదితర అంశాలపై తరచూ వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ఆఫ్ హోల్డ్ ప్రతినిధి జి.డేవిడ్‌రాజు, సైకాలజిస్టు వంశీ, సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, ఐసీడీఎస్ చైల్డ్ డెవలప్‌మెంట్ పీవోఎంవో నీలవేణి, స్కూల్ ప్రిన్సిపాల్ మదనమాల, తదితరులు పాల్గొన్నారు.

వీఎంఆర్డీఏ కమిషనర్‌ను కలిసిన 'జియ్యాని'

ఎన్.ఎ.డి.జంక్షన్, సెప్టెంబరు 3: వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్‌ను మంగళవారం డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని పలు సమస్యలను కమిషనర్‌కు వివరించారు.

స్టీల్‌ప్లాంటును ప్రైవేటీకరిస్తే ఊరుకోం

» ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్

డాబాగార్డెన్స్ (విశాఖపట్నం), సెప్టెంబరు 3: ప్రజల సొమ్ముతో ఏర్పాటైన ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు విక్రయించే హక్కు ప్రధాని నరేంద్రమోదీకి లేదని ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ అన్నారు. ఏఐటీయూసీ జనరల్ కౌన్సిల్ సమావేశాలు ముగింపు సందర్భంగా మంగళవారం సాయంత్రం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదురుగా గల గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆమె ప్రసంగించారు. ఎందరో ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పాటైన విశాఖ స్టీల్‌ప్లాంటును ప్రైవేటీకరిస్తే సహించేది లేదన్నారు. స్టీల్‌ప్లాంటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే గర్వకారణమన్నారు. పెద్దఎత్తున ప్రకృతి వనరులను కార్పొరేట్లకు మోదీ ప్రభుత్వం దోచిపెడుతోందని ఆరోపించారు. పార్లమెంటులో ఎటువంటి చర్చా లేకుండా ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర కార్మిక సంఘాలు బ్లాక్ డే పాటిస్తున్నట్టు పేర్కొన్నారు. దేశంలో మహిళలపై లైంగిక వేధింపులు అధికమయ్యాయన్నారు. మణిపూర్ బాధితులను ప్రధాని కనీసం పరామర్శించలేదన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ పని ప్రదేశాల్లో కార్మికులకు భద్రత ఉండడం లేదని, దీనిపై పోరాడాలన్నారు. తెలంగాణ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి యూసఫ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కనీస వేతన బోర్డును ఏర్పాటు చేయకపోవడంతో కోర్టు ఉత్తర్వులతో తామే ఏర్పాటు చేయించినట్టు గుర్తుచేశారు. సమావేశంలో అఖిల భారత ఏఐటీయూసీ అధ్యక్షులు రామేంద్రకుమార్, ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు ఆర్.రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, జిల్లా కార్యదర్శి జి.ఎస్.జె.అచ్యుతరావు, సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, జాతీయ కౌన్సిల్ సభ్యులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సభకు ముందు మంగళవారం డాబాగార్డెన్స్ సరస్వతీ పార్కు జంక్షన్ నుంచి అంబేద్కర్ జంక్షన్ మీదుగా సిటీ సెంట్రల్ పార్కు నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు.



జనరల్ కౌన్సిల్ సమావేశాల్లో సంఘీభావం తెలుపుతున్న నాయకులు

బాలికల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి


అవగాహన కల్పిస్తున్న కృష్ణ శ్రీ

కంచరపాలెం, సెప్టెంబరు 3: బాలికలు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వ బాలికల ఐటీఐ ప్రిన్సిపాల్ జీవీ రమణరావు, ట్రైనింగ్ అధికారి కృష్ణ శ్రీ అన్నారు. బీఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కంచరపాలెం ప్రభుత్వ బాలికల ఐటీఐలో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ గైనకాలజిస్టు నిర్మల మాట్లాడుతు బాలికల్లో వచ్చే మానసి, మానసిక, శారీరక మార్పులపై అవగాహన కల్పించారు. ఐటీఐ సిబ్బంది, బీఎస్‌ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు సుజాత, త్రినాథ్, కృష్ణారావు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వన మహోత్సవం


మొక్కలు నాటుతున్న ప్రతినిధులు

మహారాణిపేట, సెప్టెంబరు 3: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వనమహోత్సవం నిర్వహించారు. మంగళవారం ఆంధ్ర యూనివర్సిటీ ఆధ్వర్యంలోని పాఠశాలలో రోటరీ క్లబ్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ట్రస్టు ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఇ.ఎన్. ధనుంజయ్ మాట్లాడారు. మొక్కలు లేకుంటే అనేక అనర్థాలు వస్తాయని హెచ్చరించారు. రోటరీక్లబ్ ప్రతినిధులు బి. మధు, బి. మణిమాల అబ్దుల్ కలాం అజాద్ ట్రస్టు చైర్మన్ ఖాజా రహమ్‌తుల్లా, ఎస్‌కే బేగం, టి. ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంపై వ్యాసరచన పోటీలు


అవగాహన కల్పిస్తున్న అప్తాల్మిక్ ఆఫీసర్ సురేష్

సీతంపేట, సెప్టెంబరు 3: జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా జిల్లా అంధత్వ నివారణా సంస్థ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ వి. మీనాక్షి ఆధ్వర్యంలో జ్ఞాననికేతన్ హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే, నేత్రదానం అవశ్యకత, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అప్తాల్మిక్ ఆఫీసర్ ఆర్.సురేష్, కె.అనితల ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బ్రోచర్‌లను పంపిణీ చేసి తల్లిదండ్రులకు తోటివారికి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సునీత, హెడ్‌మాస్టర్ వి.సురేష్‌కుమార్, గణేష్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ టోర్నీ విజేతగా వీఎఫ్‌సీ


విన్నర్స్‌గా నిలిచిన వీఎఫ్‌సీ జట్టు

విశాఖపట్నం (స్పోర్ట్సు), సెప్టెంబరు 2: సింగమాంబ ఫుట్‌బాల్ క్లబ్ 13వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన గెద్దాల శ్రీను, పైడిరాజు స్మారక స్మారక 7ఏ సైడ్ సీనియర్ ఫుట్‌బాల్ టోర్నీలో వెలంపేట ఫుట్‌బాల్ క్లబ్ చాంపియన్‌గా నిలిచింది. సాలిగ్రామపురం పోర్టు గ్రౌండ్‌లో జరిగిన ఫైనల్స్‌లో వెలంపేట ఎఫ్‌సీ 3-2 గోల్స్ తేడాతో సింగమాంబ ఎఫ్‌సీపై గెలుపొంది ట్రోఫీని కైవసం చేసుకుంది. మ్యాచ్ నిర్ణీత సమయానికి ఇరుజట్లు గోల్‌చేయకపోవడంతో రిఫరీలు షూటౌట్స్ నిర్వహించారు. షూటౌట్స్‌లో వెలంపేట ఎఫ్‌సీ మూడు గోల్స్ చేయగా, సింగమాంబ ఎఫ్‌సీ రెండు గోల్స్‌కు పరిమితమైంది. ఫైనల్స్ మ్యాచ్‌కు ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను అభినందించారు. టోర్నీ ముగింపు కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండా ప్రసాద్, నిర్వాహకులు రాజేష్, సంతోష్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు జీతాలు చెల్లించాలి



కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

అక్కయ్యపాలెం, సెప్టెంబరు 3: ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పెస్ట్ కంట్రోల్, సెక్యూరిటీ గార్డులు, సూపర్‌వైజర్లకు ఆయా యాజమాన్యాలు వేతనాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాష్ కార్మిక శాఖాధికారులను కోరారు. అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలోని కార్మిక శాఖ కార్యాలయం ఎదుట మంగళవారం నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులతో హాస్పిటల్స్ సూపరింటెండెంట్లు, ప్రిన్సిపాల్స్, డీసీహెచ్‌ఎస్‌లు వెట్టి చాకిరీ చేయించుకోవడంతో పాటు పెరిగిన జీతాలు చెల్లించకుండా ఆయా యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం కార్మిక శాఖాధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆర్‌వీఎస్ కుమార్, జి.వామనమూర్తి, కోన లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వైజాగ్‌పటం క్లబ్ గౌరవ అధ్యక్షులుగా ఎమ్మెల్యే వంశీకృష్ణ

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 3: వైజాగ్‌పటం క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగాఎన్నుకున్నట్టు క్లబ్ సెక్రటరీ బి. రాజు పాత్రుడు తెలిపారు. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎవరు ఉంటారో వారిని తమ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం ఆనవాయితీ వస్తోందన్నారు. ఐదేళ్లగా పాటు ఈ పదవిలో ఉంటారన్నారు. క్లబ్ అధ్యక్షులు కె.సన్యాసిరాజు, ఉపాధ్యక్షులు నరవరాంబాబు, గౌరవసభ్యుడిగా ఆర్.భరత్‌కుమార్ ఎన్నికయ్యారన్నారు.

బాలకృష్ణ సేవలు ఎనలేనివి..: ఎంపీ శ్రీభరత్


వేడుకలో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే రామకృష్ణబాబు, గండి బాబ్జీ

డాబాగార్డెన్స్, సెప్టెంబరు 3: సినీ, రాజకీయ రంగాల్లో నందమూరి బాలకృష్ణ సేవలు ఎనలేనివని ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే రామకృష్ణబాబు, టీడీపీ నగర అధ్యక్షుడు గండి బాబ్జీ అన్నారు. డాబాగార్డెన్స్ సరస్వతీ పార్కు జంక్షన్ వద్ద మంగళవారం సాయంత్రం బాలకృష్ణ 50 సినీ వసంతాల వేడుకలను నిర్వహించారు. అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ సినిమాల్లో అనేక విభిన్నపాత్రల్లో బాలకృష్ణ నటించి ప్రేక్షకులను మెప్పించారన్నారు. రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఆయన భవిష్యత్తులో ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు. అతిథులను నిర్మాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాళ్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

గంగమ్మతల్లికి పూజలు

మహారాణిపేట, సెప్టెంబరు 3: ప్రకృతి వైపరీత్యాలనుంచి మత్స్యకారులకు రక్షించాలని కోరుతూ ఫిషింగ్ హార్బర్ వద్ద మంగళవారం గంగమ్మతల్లికి విశేష పూజలు నిర్వహించారు. మంగళవారం టీడీపీ నాయకుడు, మరబోట్ల యజమానుల సంఘం నాయకుడు మస్నెం బాలాజీ ఆధ్వర్యంలో ఆలయ పూజారితో సముద్రుడికి మహిళలు పూజలు చేశారు. మత్స్యకారులు సురక్షితంగా ఉండాలని గంగమ్మతల్లికి పసుపు, కుంకుమలో అర్చనలు చేశారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవటంతో ఫిషింగ్ హార్బర్ కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో మరపడవల యజమానులు మస్నెం బంగారమ్మ, యాగ శ్రీనివాస్, ఎస్. రాము, పెద్ద ఎత్తున మత్స్యకారులు పాల్గొన్నారు.

వరద బాధితులకు పులిహోర ప్యాకెట్లు

సింహాచలం, సెప్టెంబరు 3: విజయవాడలోని వరద బాధితులకు అండగా సింహాచల దేవస్థానం తన వంతుగా వరాహలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం అండగా నిలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవస్థానం ఈవో సింగాల శ్రీనివాసమూర్తి స్వచ్ఛంద సేవకుల సహకారంతో పాటు సి బ్బందిని అప్రమత్తం చేసి తయారు చేసిన పులిహోర ప్యాకెట్లను రెండు రో జులుగా పంపిస్తున్నారు. రోజుకు 10వేల చొప్పున మొత్తం ఇప్పటివరకు 20వేల ప్యాకెట్లను విజయవాడకు దేవస్థానానికి చెందిన వాహనంలో తరలించారు. పులిహోర తయారీ, విజయవాడకు తరలించటంలో దేవస్థానం కా ర్యనిర్వాహక ఇంజినీర్లు శ్రీనివాసరాజు, రాంబాబు, డీఈఈ డీవీఎస్ రామరాజు (హరి), ఏఈఓ ఎన్. ఆనందకుమార్, ఇన్‌చార్జి ఏఈఓ పిళ్లా శ్రీనివాసరావు, పర్యవేక్షణాధికారి పాలూరి నరసింగరావు, ట్రాన్స్‌పోర్టు విభాగపు అధికారి గోవర్ధన్ సహకరిస్తున్నారు.

అక్షయ ఫౌండేషన్ నుంచి ...

కంచరపాలెం : జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అక్షయ ఫౌండేషన్, టచ్ స్టోన్ చారిటీస్ ఆధ్వర్యంలో 30 వేల పులిహోర ప్యాకెట్లను విజయవాడ వరదబాధితుల కోసం మంగళవారం పంపించారు. కంచరపాలెం ఫౌండేషన్ నుంచి 20వేల ప్యాకెట్లు, గంభీరం నుంచి మరో 10వేల ప్యాకెట్లు ప్రత్యేక వాహనం ద్వారా విజయవాడ తరలించారు. ఈ కార్యక్రమంలో ప్యాకెట్ల తయారీలో పాల్గొన్న వలంటీర్స్, హరే కృష్ణ భక్తులకు ఫౌండేషన్ పెద్దలు నిష్కించిన భక్తదాస, టచ్ స్టోన్ చారిటీస్ శ్రీయదురాజా దాస ధన్యవాదాలు తెలిపారు.


విజయవాడలో పర్యటిస్తున్న జేసీ


అక్షయఫౌండేషన్ ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్ల తయారీలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

వరద బాధితుల సహాయ కార్యక్రమాల్లో జేసీ

డాబాగార్డెన్స్: విజయవాడలో వరద బాధితుల సహాయ కార్యక్రమాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ మయ్యూర్ అశోక్ పాల్గొన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆదేశాలతో అక్కడి పలు ప్రాంతాలను పరిశీలించారు. వరద బాధితులకు అవసరాలను గుర్తించారు. బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తోడుగా ఉంటుందని తెలిపారు.

విజయవాడ తరలివెళ్లిన విశాఖ అధికారులు

» వరద ప్రాంతాల్లో ఈపీడీసీఎల్, జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ, రెవెన్యూ సిబ్బంది సహాయక చర్యలు

విశాఖపట్నం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వరద బాధిత సహాయక చర్యల్లో పాల్గొనడానికి విశాఖపట్నం నుంచి వివిధ ప్రభుత్వ సంస్థలకు చెందిన అధికారులు, సిబ్బంది తరలి వెళ్లారు. వర్షాల కారణంగా నాలుగు రోజులుగా నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడానికి ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ సారథ్యంలో 600 మంది ఇంజనీర్లు, లైన్‌మెన్లు వెళ్లారు. జీవీఎంసీ నుంచి కమిషనర్ సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో 1,500 పారిశుధ్య కార్మికులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వెళ్లారు. అలాగే ఉత్తరాంధ్రాలో అన్ని మునిసిపాలిటీల నుంచి సిబ్బందిని తీసుకొని వీఎంఆర్‌డీఏ జాయింట్ కమిషనర్ రవీంద్ర బయలుదేరి వెళ్లారు. వారు కూడా అక్కడ సహాయక చర్యలు చేపడతారు. సిబ్బందికి మార్గదర్శనం చేయడానికి జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ వెళ్లారు. అక్షయపాత్ర, గీతం విద్యా సంస్థలు ఆహార పొట్లాలు విజయవాడకు పంపించాయి. అలాగే రుషికొండలో స్కూబా డైవింగ్ నిర్వహించే బలరామునాయుడు బృందం కయాకింగ్ బోట్లను వేసుకొని విజయవాడ వెళ్లి వరద నీటిలో ఉన్న వారిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. మానవతా దృక్పథంతో ఎవరికి తోచిన సాయం వారు చేస్తున్నారు.

మహా విలీనం?

... 5వ పేజీ తరువాయి

లేకుండా చర్యలు తీసుకుంటామని, ఉపాధి పథకంపై కూడా మాట్లాడతానని చెప్పినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో నాయకులంతా జీవీఎంసీలో విలీనానికి అంగీకారం తెలిపారు. ఆనందపురం మండలంలోని 26 పంచాయతీలు, పద్మనాభం మండలంలో 22, భీమిలి మండలంలో 16...మొత్తం 64 పంచాయతీలను జీవీఎంసీలో విలీనం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం.ఈ సమావేశంలో భీమిలి మండల టీడీపీ నాయకులు దంతులూరి అప్పల నరసింహరాజు, గాడు వెంకటప్పడు, యరబాల అనిల్‌ప్రసాద్, శరగడ అప్పారావు, అల్లు చిన్నయ్య, గాడు తాతినాయుడు, సంకురుభుక్త ప్రకాష్, గరికిన పరశురాం, ఆనందపురం మండలానికి చెందిన నాయకులు గంట్రెడ్డి స్వామినాయుడు, బీఆర్‌బీ నాయుడు, మహంతి శివాజీ, తాట్రాజు అప్పారావు, బమ్మిడి సూర్యనారాయణ, కాకర వెంకటరమణ, పద్మనాభం మండల నాయకులు కోరాడ రమణ, కశిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్‌కుమార్, దంతులూరి గోపిబాబు, రాచకొండ అప్పల నర్సింహమూర్తి, కురిమిన లీలావతి, పెంట పావని, మజ్జి నందీశ్వరరావు, గొర్రిపోటు ఎర్రునాయుడు, తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, జనసేన నాయకులు శాకరి శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు కంటుభుక్త రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

చెత్త పన్ను రద్దు?

... 5వ పేజీ తరువాయి

కూటమి నేతలు, అభ్యర్థులు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. కూటమి అధికారంలో వచ్చిన తర్వాత యూజర్ చార్జీలు వసూలును జీవీఎంసీ అధికారులు పూర్తిగా నిలిపివేశారు. అయితే ఈ విషయం అధికారికంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేందుకు ఈనెల పదో తేదీన జరిగే జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేయాలని కూటమి ప్రజా ప్రతినిధులతోపాటు కార్పొరేటర్లు నిర్ణయించినట్టు తెలిసింది. కూటమి నేతలు ఇంకా ప్రకటన చేయనప్పటికీ యూజర్ చార్జీలు రద్దు కోసం జీవీఎంసీ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

బీచ్ రోడ్డులో హెలికాప్టర్ మ్యూజియం

... 5వ పేజీ తరువాయి

ఉపయోగించేవారు. దీని సర్వీసు పూర్తి కావడంతో డీ కమిషనింగ్ చేసి ఆ స్థానంలో సీ కింగ్స్ హెలికాప్టర్లను జలాశ్వకు అనుసంధానం చేశారు. విశాఖపట్నంలో ఏటా డిసెంబరులో నిర్వహించే నేవీడే కార్యక్రమాల్లో కమెండోలు తాళ్ల ద్వారా సముద్రంలో దిగి బాధితులను రక్షించడానికి ఈ యుహెచ్-3 హెచ్ హెలికాప్టర్‌నే వినియోగించేవారు. అది ఇప్పుడు మ్యూజియంగా మారబోతున్నది.

విమానానికి బాంబు బెదిరింపు

... 5వ పేజీ తరువాయి

అనుసరించి విమానాన్ని తనిఖీ చేసి ఎటువంటి అపాయం లేదని నిర్ధారించుకున్న తరువాత తిరిగి ఢిల్లీ పంపించడానికి అనుమతించారు. ఈ క్రమంలో రాత్రి 8.55 గంటలకు విశాఖ నుంచి ఢిల్లీ బయలుదేరాల్సిన విమానం 11.45 గంటల వరకూ విశాఖ విమానాశ్రయంలో నిలిచిపోయింది. ఈ విమానం రాత్రి 12.30 గంటలకు బయలుదేరే అవకాశం ఉందని తెలిసింది. ఇదిలావుండగా బెదిరింపు కాల్‌పై ఢిల్లీ పోలీసులకు అక్కడి విమానాశ్రయ అధికారులు ఫిర్యాదు చేయడంతో ఆగంతకుడి గాలిస్తున్నట్టు తెలిసింది. కాగా ఇదే విమానంలో ఎంపీ పురందేశ్వరి ఢిల్లీ నుంచి విశాఖ చేరుకున్నారు.

విద్యా సమాఖ్య కేంద్రం మూత

... 5వ పేజీ తరువాయి

కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను రెండు రోజుల క్రితం మూసివేశారు. అక్కడ పని చేసే టీచర్లు సంబంధిత పాఠశాలల్లో చేరారని డీఈవో చంద్రకళ తెలిపారు. త్వరలో మినీ కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వం మాదిరిగా మినీ సెంటర్లలో టీచర్లను కాకుండా బోధనేతర సిబ్బందిని నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

'పోర్టు సమస్య పరిష్కరించే వరకు అధికారుల బదిలీ ఆపాలి'


మాట్లాడుతున్న నిర్వాసిత ఉద్యోగ సంఘ ప్రతినిధులు

మహారాణిపేట, సెప్టెంబరు 3: తమ సమస్యల పరిష్కారమయ్యే వరకు నిష్పక్షపాతంగా పనిచేసిన పోలీసు అధికారులను బదిలీ చేయవద్దని అదానీ గంగవరం పోర్టు నిర్వాసిత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ప్ర భుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సంఘం సభ్యులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. గంగవరం పోర్టు వస్తే గంగవరం, దిబ్బపాలెంలకు చెందిన యువతకు మేలు జరుగుతుందని ఆశపడి సుమారు 1800 ఎకరాల భూమి ఇచ్చామన్నారు. పోర్టు ఏర్పాటైన తర్వాత ఈ గ్రామాల్లోని కేవలం 600 మందికి మా త్రమే ఉద్యోగాలు ఇచ్చారన్నారు. అవి కూడా చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు వివరించారు. దీనిపై అనేక పోరాటాలు చేసినట్టు చెప్పారు. సెటిల్‌మెంట్ కింద పోర్టు, రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో ఒప్పందం కుదిరిందన్నారు. అయినా, యాజమాన్యంనుంచి పూర్తి పరిహారం రాలేదని వాపోయారు. ఈ స్థితిలో పోర్టు యాజమాన్యంతో ఒప్పందం చేసుకున్న అధికారులను బదిలీ చేస్తే సమస్య మళ్లీ తొలుతకు వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్య తెలిసిన అధికారులైతేనే పరిష్కారం లభిస్తుందని, అధికారుల బదిలీ ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, గంటిపిల్లి అమ్మోరు, కదిరి సత్తయ్య, సత్యారావు, సభ్యులు పాల్గొన్నారు.

నేడు మరికొన్ని రైళ్లు రద్దు

విశాఖపట్నం, సెప్టెంబరు 3: భారీ వర్షాలతో జత రేక్‌లు అందుబాటులో లేక 4న (బుధవారం) విశాఖ-సికింద్రాబాద్ మధ్య రాకపోకలు సాగించే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు కొన్ని రైళ్లను రద్దు చేశారు. 4న (బుధవారం) విశాఖ-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (20708), విశాఖ-సికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (20833)), నాందేడు-విశాఖ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (20812), పాండిచ్చేరి-హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (12868), సికింద్రాబాద్-విశాఖ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (20707), సికింద్రాబాద్-విశాఖ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (20834) రద్దు చేశారు. కాగా, మూడు రోజులుగా రైళ్ల రద్దుతో ఒరిజినేటింగ్ స్టేషన్లలో జత రేక్‌లు నిలిచిపోవడంతో మంగళవారం (3న) విశాఖ-నాందేడు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (20811), నాందేడు-సంబల్‌పూర్ నాగావళి ఎక్స్‌ప్రెస్ (20810), చెన్నై సెంట్రల్-హౌరా మెయిల్ ఎక్స్‌ప్రెస్ (12840), చెన్నై సెంట్రల్-విశాఖ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (22870), హౌరా-సికింద్రాబాద్ ఫలక్‌నూమా ఎక్స్‌ప్రెస్ (12703), గుంటూరు-విశాఖ ఉదయ్ ఎక్స్‌ప్రెస్ (22702), కడప/తిరుపతి-విశాఖతిరుమల ఎక్స్‌ప్రెస్‌లు రద్దు చేయాల్సి వచ్చినట్టు ఆయన తెలిపారు.

రైల్వే ఉద్యోగి అదృశ్యం

కంచరపాలెం,సెప్టెంబరు 3 : పదోన్నతి వచ్చి చెప్పి ఇంటి నుంచి వెళ్లిన రైల్వే ఉద్యోగి అదృశ్యమైన సంఘటన కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలివి.. తాటిచెట్లపాలెం రైల్వే క్వార్టర్స్‌లో నివాశముంటున్న యలగాడ సీతయ్య (53), స్థానిక రైల్వేలో కోచింగ్ కాంప్లెక్స్‌లో గ్రేడ్-2 ఫిట్టర్‌గా పనిచేస్తున్నాడు.తనకు పదోన్నతి వచ్చిందని రాయగడ బదిలీ అయినట్టు భార్యతో చెప్పి గత నెల 12న ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన తిరిగిరాలేదు. ఫోన్ చేస్తే స్పందించకపోవడంతో భార్య గౌరి పలుచోట్ల వాకబు చేశారు. ఫలితంలేకపోవడంతో మంగళవారం ఫిర్యాదు చేశారు. సీఐ భాస్కరరావు నేతృత్వంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణకుమారి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

కనకమహాలక్ష్మి ఆలయంలో ముగిసిన శ్రావణమాసోత్సవాలు

జగదాంబ కూడ లి, సెప్టెంబరు 3: వన్‌టౌన్‌లోని కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో గత నెలరోజులుగా నిర్వహించిన శ్రావణమాసోత్సవ ప్రత్యేక పూజలు ముగిశాయి. చివరి రోజైన మంగళవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక హోమం, కుంకుమ పూజలను ఈవో శ్రీనివాసులు రెడ్డి, జేఈవో వి. రాంబాబు ఆధ్వర్యంలో అర్చకులు నిర్వహించారు. శ్రావ ణలక్ష్మిగా కనకమహాలక్ష్మి గత నెలరోజులుగా భక్తులతో ప్రత్యేకంగా పూజలందుకున్నారు. సామూహిక కుంకుమపూజలతోపాటు ఐశ్వర్యాలు సమకూర్చే హోమాలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకున్నారు. నిత్య పూజల్లో భాగంగా అష్టదళపద్మారాధన, 108 స్వర్ణపుష్పాలతో అమ్మవారిని అలంకరించి పూజలు జరిపారు.

108 వాహనాల నిర్వహణలో జాగ్రత్త

సీతంపేట, సెప్టెంబరు 3: వర్షా కాలమైనందున 108 వాహనాలను శుభ్రంగా ఉంచాలని ఆరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ సంస్థ సిబ్బంది సూచించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో 108 వాహనాలు 52, 102 వాహనాలు 67, 104 వాహనాలు 79 ఉన్నాయన్నారు. ఆయా వాహనాల సిబ్బందిని డీఎంహెచ్‌వో కార్యాలయంలో హెచ్‌ఓ ఫ్లీట్ తేజ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎం త్రినాధరావు, 108 సిటీ కోఆర్డినేటర్ సురేష్, 104 డిఎం అచ్యుతరావు, 102 కో ఆర్డినేటర్ శేఖర్, అనకాపల్లి జిల్లా ప్రతినిధి నాగేశ్వరరావు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

దుర్గాలమ్మ గుడి హుండీ ఆదాయం రూ. 12 లక్షలు

పూర్ణామార్కెట్, సెప్టెంబరు 3: పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ గుడి హుండీలను మంగళవారం ఆలయ ఈవో శేఖర్‌బాబు ఆధ్వర్యంలో లెక్కించారు. ఐదు నెలలకు గాను రూ. 12 లక్షలు, బంగారం, వెండి వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో 35 వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరావు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రూయిజ్ పర్యాటకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు


సమావేశంలో పోర్టు, ఇతర శాఖల అధికారులు

విశాఖపట్నం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టులో నిర్మించిన క్రూయిజ్ టెర్మినల్ ద్వారా వచ్చే అంతర్జాతీయ పర్యాటకులకు పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతులు సమకూర్చాలని పోర్టు అధికారులు కోరారు. పోర్టు సమావేశ మందిరంలో వివిధ వర్గాలతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. క్రూయిజ్ టెర్మినల్ ప్రత్యేకతలు వివరించి, ఇక్కడికి వచ్చే అంతర్జాతీయ పర్యాటకులకు ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించాలని కోరారు. పర్యాటక రంగంలో ఉన్నవారు పోర్టుతో కలిసి పనిచేస్తే విశాఖ నగరంతో పాటు పర్యాటక ప్రాంతాలన్నీ అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ సమావేశంలో ఏపీ పర్యాటక శాఖ రీజనల్ డైరక్టర్ శ్రీనివాస ఫణి, పోర్టు అధికారులు, టూర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

వీఎంఆర్‌ఏ భూములు సంరక్షించాలి: కమిషనర్

విశాఖపట్నం, సెప్టెంబరు 3: వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ మంగళవారం కొత్తవలస, నిడిగట్టు, కాపులుప్పాడ, పరదేశిపాలెం, తదితర గ్రామాల్లో క్షే త్రస్థాయిపర్యటన జరిపారు. సంస్థకు సంబంధించిన భూములను పరిశీలించారు. ఈ భూములన్నింటికీ పెన్సింగ్ వేసి సంరక్షించాలని అధికారులను ఆదేశించారు. న్యాయపరమైన ఇబ్బందులను అధిగమించాలని కోరారు. కాపులుప్పాడలో ఉన్న చెరువు పునరుద్ధరణకు గలఅవకాశాలపై రెవెన్యూ అధికారులతో చర్చించారు. ఈ పర్యటనలో ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, చీఫ్ అర్బన్ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ప్రధాన ఇంజినీరు భవానీ శంకర్, ఎస్ఈ బలరామరాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడ సహాయక చర్యలకు జీవీఎంసీ బృందం

» 1500 మంది పారిశుధ్య సిబ్బంది, 50 మంది ఉద్యోగులు

విశాఖపట్నం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): విజయవాడ వరద సహాయకచర్యల్లో పాల్గొనేందుకు జీవీఎంసీ నుంచి సిబ్బంది, అధికారులు మంగళవారం తరలి వెళ్లారు. కమిషనర్ పి.సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో అదనపు కమిషనర్ ఎస్ఎస్‌వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, 1500 మంది పారిశుధ్య సిబ్బంది, 16 మంది శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సూపరింటెండెంట్ ఇంజనీరు, ముగ్గురు కార్యనిర్వాహక ఇంజనీర్లు, ముగ్గురు ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఎనిమిది మంది సహాయక ఇంజనీర్లుతో కూడిన బృందం 29 బస్సుల్లో విజయవాడ బయలుదేరి వెళ్లింది. వీరితోపాటు సహాయక కార్యక్రమాలు చేపట్టేందుకు అవసరమైన ఏడు తాగునీటి ట్యాంకర్లు, నీటి పంపింగ్ యంత్రం, సిబ్బందికి అవసరమైన పరికరాలు, రెయిన్‌కోట్లను వెంట తీసుకువెళ్లారు.

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్టు

పద్మనాభం, సెప్టెంబరు 3: యువకుడ్ని హత్య చేసేందుకు యత్నించిన నిందితుడ్ని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని పాండ్రంగి పంచాయతీ పాత సామయ్యవలసకు చెందిన డ్రైవర్ రౌతు రమణ తన వద్ద క్లీనరుగా పనిచేస్తున్న కోన శ్రీనివాస్ తన భార్యతో చనువుగా ఉంటున్నాడన్న కారణంతో మందుపార్టీకి పిలిచి కత్తితో దాడి చేశాడు. శ్రీనివాస్ గాయంతో బయటపడ్డాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సీఐ సీహెచ్ శ్రీధర్ నిందితుడ్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా కోర్టు 11 రోజులు రిమాండు విధించింది.

ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు

భీమునిపట్నం, సెప్టెంబరు 3: ప్రజాసమస్యలను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. మంగళవారం తోటవీధిలో కార్పొరేటర్ గంటా అప్పలకొండతో కలిసి పర్యటించారు. చురకల రమణ, ఎ.గురునాథరావు, జి.పోలిరాజు, తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

భీమునిపట్నం, సెప్టెంబరు 3: రోడ్డు ప్రమాదంలో గాయపడిన అబ్దుల్‌గఫూర్ వైద్యం కోసం ఫ్రెండ్స్ అసోషియేషన్ ఆఫ్ భీమిలి రూ. 10వేల సహాయాన్ని అందించారు. సంస్థ సభ్యులు సత్యనారాయణ విజ్జపు, సన్నీ కాళ్ల, సూర్య శ్రీనివాస్ ముసునూరి, మారోజు గోపి పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ఎంవీపీకాలనీ, సెప్టెంబరు 3: స్థానిక సత్యసాయి విద్యావిహార్‌లో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. మాతృభాష గొప్పతనం ప్రతిబింబించేలా విద్యార్థులు వివిధ కార్యక్రమాలను ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశారు. ప్రిన్సిపాల్ చేకూరి వరలక్ష్మి పర్యవేక్షించారు.

జూట్ కార్మికుల సమస్యపై వినతి

తగరపువలస, సెప్టెంబరు 3: చిట్టివలస జూట్ మిల్లు సమస్యలను పరిష్కరించేలా చూడాలని కోరుతూ బీజేపీ నేత జీవీఎల్ నరసింహారావుకు మంగళవారం విశాఖలో కార్మికసంఘాల నాయకులు వినతిపత్రాన్ని అందించారు. జూట్‌మిల్లు మూతప డే సమయంలో 400 మంది కార్మికులు వారసుల పేర్లతో పనిచేసేవారన్నారు. వారిలో కొందరు చనిపోయారని, ఉన్న వారికి పరిహారం అందడం లేదన్నారు. సమస్యను కేంద్ర కార్మిక శాఖ దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించాలని కోరారు. వినతిపత్రాన్ని అందించిన వారిలో జేవీ కైలాస్‌రెడ్డి, దల్లి అప్పలరెడ్డి ఎం.ఆదినారాయణ, ఏఐటీయూసీకి చెందిన కానూరి రాం బాబు, చిల్ల అప్పలసూరి, టీఎన్‌టీయూసీకి చెందిన సాడి అచ్చిబాబు, గురుమూర్తి తదితరులున్నారు.

బంగ్లామెట్టలో 'స్వచ్ఛతా పక్వాడ'

తగరపువలస: స్థానిక బంగ్లామెట్ట పాఠశాలలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ షర్మిల, ఉపాధ్యాయులు రమేష్, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **సరిపోదా శనివారం :** జగదాంబ, సంగం, కామేశ్వరి, శ్రీరామ, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ, ఊర్వశి (కంచరపాలెం), నరసింహ (గోపాలపట్నం), కన్య-1,2 (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), అరుణ (పెదగంట్యాడ), తాతా (తగరపువలస)
- **మారుతీనగర్ సుబ్రహ్మణ్యం :** శ్రీకన్య, మెలోడి, నటరాజ్ (పెందుర్తి), లక్ష్మీకాంత్ (గాజువాక)
- **ఆయ్ :** రమాదేవి, వెంకటేశ్వర-2, కిన్నెర, శ్రీనరసింహ (గోపాలపట్నం), శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), హెవెన్-3 (గాజువాక), రాములమ్మ (తగరపువలస)
- **కమిటీ కుర్రోళ్ళు :** శరత్, శ్రీవెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), నటరాజ్ (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **డిమోంటీ కోలనీ-2 :** శ్రీరామ, మెలోడి, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), లక్ష్మీకాంత్ (గాజువాక)
- **తంగలాన్ :** శారద, నటరాజ్ (పెందుర్తి), లక్ష్మీకాంత్ (గాజువాక)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 48, టమాటా 27, వంకాయలు (తెలుపు) 30, వంకాయలు (నలుపు) 34, బెండకాయలు 30, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 22, బీరకాయలు 36, ఆనపకాయలు 16, కాలీఫ్లవర్ 36, క్యాబేజీ 22, క్యారెట్ 30, దొండకాయలు 32, బంగాళదుంపలు 29, అరటికాయ (పె)8, మునక్కాడలు (కిలో) 42, అల్లం (పాతది) 110, బరబాటి 38, ముల్లంగి 28, నిమ్మకాయలు (కిలో) 100, గోరుచిక్కుడు 34, దోసకాయలు 26, వె ల్లుల్లి (పెద్దవి) 280, కొబ్బరికాయ (పెద్దది) 24, బీన్స్ (పెన్సిల్) 98, పొటల్స్ 38, కీరదోస 32, కాప్సికమ్ 58, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 40, చిలగడదుంపలు 48, కంద 58, దేముడు చిక్కుడు 62, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 5, పాలకూర (కట్ట) 5, తోటకూర (కట్ట) 5, మామిడికాయలు 60, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 28, మామిడి అల్లం 70, బొప్పాయి 30, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	505
విజయనగరం	509
శ్రీకాకుళం	509

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	-- 91
ఫారం ధర	-- 111
విత్ స్కిన్	-- 192
స్కిన్‌లెస్	-- 202



పర్యావరణ పరిరక్షణ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపీ శ్రీభరత్



మొక్కకు నీరుపోస్తున్న ఎంపీ, మొక్కలు నాటుతున్న విద్యార్థినులు

వ్యక్తిగత మార్పుతోనే సమాజ చైతన్యం

» 'ఏక్ పేడ్ మాకే నామ్'లో ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వ్యక్తి గత మార్పుతోనే సామాజిక చైతన్యం సాధ్యమవుతుందని ఎంపీ ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజ నీరింగ్ కళాశాల మైదానంలో 'ఏక్ పేడ్ మాకే నామ్' పేరుతో ఆయన మంగళవారం వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏయూను డ్రగ్ ఫ్రీ, ర్యాగింగ్‌ఫ్రీ, ప్లాస్టిక్ ఫ్రీ, గ్రీన్ క్యాంపస్‌గా తీర్చిదిద్దాలన్నారు. ఇందుకు కృషిచేస్తున్న ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ జి.శశిభూషణరావును అభినందించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మానసిక ఒత్తిడిని ఎదుర్కొనేందుకు ఆరోగ్యకరమైన మార్గాలను అనుసరించాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ విశ్వవిద్యాలయాలను పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. కారణాలు ఏవైనా గత పాలకుల నిర్లక్ష్య ధోరణితో ఏయూ రాజకీయ వేదికగా మారిపోయిందన్నారు. వర్సిటీని మళ్లీ ఉన్నత శిఖరాన నిలబెట్టేలా కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందన్నారు. విద్యా వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ శశిభూషణరావు మాట్లాడుతూ వర్సిటీలో పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. డ్రగ్, ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్‌గా తీర్చిదిద్దేం దుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, పక్కాగా అమలు చేస్తామన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఈఎన్ ధనుంజయరావు వర్సిటీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు, మేధావులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ ఎస్.కిశోర్‌బాబు, ప్రిన్సిపాళ్లు, డీన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీతోపాటు వివిధ విభాగాల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం మొక్కలు నాటారు.

'అద్దె బస్సు డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి'


మద్దిలపాలెం ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

మద్దిలపాలెం, సెప్టెంబరు 3: విశాఖ-1 డిపోలో తొలగించిన అద్దె బస్సు డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు పి.సత్యనారాయణ, అప్పారావు మాట్లాడుతూ పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర విశాఖ-1 డిపోలో ఆరు బస్సులు అద్దెకు నడుపుతున్నారని చెప్పారు. ఆ బస్సుల్లో పనిచేస్తున్న ఐదుగురు డ్రైవర్లకు నోటీసులు ఇవ్వకుండా తొలగించడం అన్యాయమన్నారు. కార్మిక చట్టాలు అమలు చేస్తామని అగ్రిమెంట్ చేసిన ఆర్టీసీ యాజమాన్యం వీటిని పాటించడం లేదని విమర్శించారు మూడు నెలల క్రితం శ్రీకాకుళం వద్ద జరిగిన ప్రమాదంలో కాలు విరిగిన డ్రైవర్‌కు వైద్యం చేయించలేదన్నారు. కూర్మన్నపాలెం, అనకాపల్లి డిపోల్లో అద్దె బస్సు డ్రైవర్లకు మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదన్నారు. డ్రైవర్లను విధుల్లోకి తీసుకోకుంటే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు అర్జున్, రవి, శంకర్, ఈశ్వరరావు పాల్గొన్నారు.

అప్పన్నకు వైభవంగా ఆర్జిత సేవలు


నిత్య కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం, సెప్టెంబరు 3: వరాహలక్ష్మీనృసింహస్వామికి ఆర్జిత సేవలు వైభవంగా జరిగాయి. సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని భూ, నీలాదేవి సమేతంగా ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో సంకల్పించి తులసీ దళార్చన చేశారు. అదే వేదికపై ఆర్జిత నిత్యకల్యాణోత్సవాన్ని జరిపారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాల తరువాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. శ్రావణబహుళ అమావాస్య సందర్భంగా స్వామి దేవళంలో పూజలు జరిపారు. రాజభోగం సమయంలో సుదర్శన పెరుమాళ్‌ను పల్లకిలో ఉంచి ప్రధాన మాడవీధుల్లో ఊరేగిస్తూ గ్రామబలిహరణ నిర్వహించారు. గోదాదేవికి విశేష ఆరాధనలు చేశారు. సాయంత్రం బేడామండపంలో తిరువీధి నిర్వహించారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి: ఆర్డీవో

పద్మనాభం(రూరల్), సెప్టెంబరు 3: రైతు సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ ఆదేశించారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో భూ లావాదేవీలపై సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం రెడ్డిపల్లి గ్రామంలో సర్వే నంబరు 92,93లో ఉన్న 2.60 ఎకరాల ఇనాం భూమిని జిరాయితీగా మార్చాలని రైతులు దరఖాస్తు చేసుకున్నారని, పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎ.ఆనంద్‌కుమార్, హెచ్‌డీటీ యోగి, ఎంఆర్ఐ కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని వినతి


తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న గ్రామస్థులు

పద్మనాభం(రూరల్), సెప్టెంబరు 3: మండలంలోని అయినాడ పంచాయతీ రాజ్యలక్ష్మి అమ్మవారి ఆలయ భూమిని ఆక్రమించి, విక్రయించేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు మంగళవారం తహసీల్దార్ ఎ.ఆనంద్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. అమ్మవారికి సర్వే నంబరు 5/2లో ఉన్న 7.32 ఎకరాల భూమిని గ్రామానికి చెందిన వెంకటప్పడు ఉరఫ్ రమణ ఆక్రమించుకుని రేకుల షెడ్డు నిర్మించారన్నారు. ఇందులో 30 సెంట్లను విశాఖకు చెందిన దుర్గ సతీష్‌కు విక్రయించాడన్నారు. ఈ భూమి వివాదంపై కోర్టుకు వెళ్లగా.. తీర్పు ఆలయానికి అనుకూలంగా వచ్చిందని వివరించారు. ఈ స్థలంలో గ్రామస్థుల ఆమోదంతో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్లు నిర్మించామని, వంశపారంపర్య ట్రస్టీగా మామిడి శివ వ్యవహరిస్తున్నట్టు తెలిపారు. మిగిలిన స్థలం అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. మామిడి శివరామకృష్ణ, రమేష్, కోరాడ పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

5న తెలుగుశక్తి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా, బీవీరామ్, తదితరులు

ఎంవీపీ కాలనీ, సెప్టెంబరు 3: ఈ నెల 5న తెలుగుశక్తి ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు బీవీ రామ్ తెలిపారు. సీగ్రీన్ హోటల్‌లో నిర్వహించనున్న ఉత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తన నివాసంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీవీ రామ్ మాట్లాడుతూ ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తామన్నారు. 95 ఏళ్ల వయసులోనూ విద్యా బోధన చేస్తున్న ప్రొఫెసర్ శాంతమ్మకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ లేదా పద్మభూషణ్ ప్రకటించాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి ప్రతిమలనే పూజిద్దాం

» మేయర్ హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్

వెంకోజీపాలెం, సెప్టెంబరు 3: పర్యావరణ పరిరక్షణకు వినాయక మట్టి ప్రతిమలు పూజించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి సూచించారు. మంగళవారం ఆమె జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్‌తో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో మట్టి గణపతుల ప్రాధాన్యంపై సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఆర్పీలు, ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర వాసులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత నగర వాసులపై ఉందన్నారు. అందువల్ల మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టరాఫ్ పారిస్, థర్మోకోల్ వినియోగించిన విగ్రహాలతో పర్యావరణానికి హాని కలగడమే కాకుండా సముద్ర జలాలు కలుషితమవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహనకు పాఠశాలల విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్టు చెప్పారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రకృతి విధ్వంసం చేయడంతో అనేక విపత్తులు చూస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో వినాయక చవితి పర్యావరణ హితంగా నిర్వహించేలా రిసోర్స్ పర్సన్స్ మహిళా సంఘాలు ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.


వినాయకుడి మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న మేయర్, కమిషనర్

దక్షిణ కొరియా సంస్థతో కలిసి గ్రీన్ వెసెల్ నిర్మాణం

» షిప్‌యార్డు సీఎండీ హేమంత్ ఖత్రీ


ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న రెండు సంస్థల ప్రతినిధులు

మల్కాపురం, సెప్టెంబరు 3: పర్యావరణ పరిరక్షణలో భాగంగా దక్షిణ కొరియా సంస్థతో కలిసి గ్రీన్ వెసెల్ నిర్మాణాన్ని ఇండియాకు చెందిన లోటస్ వైర్‌లెస్ టెక్నాలజీ (ఎల్‌డబ్ల్యూటీ)తో చేపడుతున్నట్టు షిప్‌యార్డు సీఎండీ హేమంత్ ఖత్రీ తెలిపారు. ఇందుకు సంబంధించి దక్షిణ కొరియాకు చెందిన విన్‌స్పెన్ కంపెనీ సీఈవోతో మంగళవారం షిప్‌యార్డులో ఎంవోయూ కుదుర్చుకుంది. ఈ సందర్భంగా హేమంత్ ఖత్రీ మాట్లాడుతూ దక్షిణ కొరియా కంపెనీ భాగస్వామ్యం ద్వారా గ్రీన్ వెసెల్ నిర్మాణంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువస్తామన్నారు. ఎల్‌డబ్ల్యూటీ సీఎండీ మణిందర్‌సింగ్ మాట్లాడుతూ గ్రీన్ వెసెల్ నిర్మాణం ద్వారా ఉత్తమమైన దక్షిణ కొరియా ఇంజనీరింగ్ వ్యవస్థను భారత్‌కు తీసుకువస్తామన్నారు. దక్షిణ కొరియాకు చెందిన విన్‌స్పెన్ కంపెనీ సీఈవో మిస్టర్ లీ చిల్ హన్ మాట్లాడుతూ ఈ ఎంవోయూ భారత్, దక్షిణ కొరియా మధ్య స్నేహాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.

అపోలో ఆస్పత్రిలో అడల్ట్ వ్యాక్సినేషన్ సెంటర్ ప్రారంభం


వ్యాక్సిన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న రామచంద్రరావు

ఆరిలోవ, సెప్టెబరు 3: టీకా ద్వారా వయోజనులకు వ్యాధుల నుంచి రక్షణ కల్పించవచ్చునని ఆపోలో వైద్యశాల సీవోవీ రామచంద్రరావు అన్నారు. మంగళవారం ఆరిలోవ హెల్త్‌సిటీలో ఫైజర్ ఇండి, అపోలో ఆస్పత్రి సంయుక్తంగా వయోజనుల వ్యాక్సినేషన్ కోసం సెంటర్‌ఆఫ్ ఎక్సలెన్స్ సెంటర్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అపోలో ఆస్పత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రామచంద్ర ఫైజర్ వాక్సిన్ డైరెక్టర్, మెడికల్ అధికారి డాక్టర్ సంతోష్‌కౌర్ మాట్లాడుతూ న్యూమోకాల్ వ్యాధి, ఇన్ఫ్లూ ఎంజాహ్యామన్ పాపిల్లో వైరస్, హెపటైటీస్ బీ తదితర వ్యాధులనుంచి రక్షణకు ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లక్ష్యమన్నారు. దేశ వ్యాప్తంగా సుమారు 90 శాతం వీపీడీలకు సంబంధించి మరణాలు పెద్దవారిలోనే సంభవిస్తున్నాయన్నా రు. వీపీడీ సంబంధిత ఆరోగ్య సమస్యల నివారణకు టీకాలు అవసరమన్నారు.

'మద్యం దుకాణాల్లో పాత వారికి అవకాశమివ్వాలి'

ఆనందపురం, సెప్టెంబరు 3: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయనున్న మద్యం పాలసీలో భాగంగా దుకాణాల్లో పని చేసిన వారికి ఉద్యోగావకాశాలు కల్పించాలని ఏపీ లిక్కర్ వర్కర్స్ యూనియర్ రాష్ట్ర ప్రధాన అధ్యక్షులు కె.సుధాకర్ పేర్కొన్నారు. మంగళవారం వెల్లంకి గ్రామంలో జిల్లా మద్యం దుకాణాల నిరుద్యోగ కార్మిక సభ్యుల కమిటీ అధ్యక్షుడు పాలకొల్లు కమల్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 1998 నుంచి 2019 వరకు ప్రభుత్వం అమలుచేసిన ప్రైవేటు మద్యం దుకాణాల్లో పని చేసేవారమని, వైసీపీ తమను టీడీపీ కార్యకర్తలుగా ముద్రవేసి తొలగించి, వైసీపీ కార్యకర్తలకు అవకాశం కల్పించిందన్నారు. దీనిపై కోర్టులను ఆశ్రయించినా న్యాయం జరగలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రైవేటు మద్యం దుకాణాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో 2019 ముందు పనిచేసిన వారందరికీ ఉద్యోగావశం కల్పించాలని కోరారు. ఈ సంద ర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ఎండీ ఇస్మాయల్, కె.చంద్రరావు, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

» ప్రైవేటు ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ పత్రాలు అప్‌డేట్ చేసుకోవాలి

» యాజమాన్యాలకు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సూచన


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

విశాఖపట్నం, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వ్యాధుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖ అధికారులకు అందించాలని కలె క్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రైవేటు ఆస్ప త్రుల ప్రతినిధులతో మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులతో ఆస్పత్రుల్లో చే రే వారి నుంచి అధిక ఫీజులు వసూలు చేయరాదన్నారు. ఆస్పత్రుల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన పత్రాలన్నీ క్రమం తప్పకుండా అప్‌డేట్ చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు, ప్రసవాల వివరాలను ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖ కార్యాలయానికి అందించాలన్నారు. ప్రతి ఆస్పత్రి తప్పనిసరిగా ఫైర్, ఎలక్ట్రిసిటీ ఆడిట్, మాక్ డ్రిల్ నిర్వహిం చాలన్నారు. ఎన్‌టీఆర్ వైద్య సేవ గుర్తింపు కలిగిన ప్రైవేటు ఆస్పత్రులు అదనంగా డబ్బు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-2002 ప్రకా రం ఆస్పత్రులు నమోదు చేయించుకోవాలన్నారు. పీసీపీఎన్ డీటీ యాక్ట్ ప్రకారం అన్ని ఆల్ట్రాసౌండ్ కేంద్రాలు నమోదు చేయించుకోవాలన్నారు. ఆయా కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు, డెమో నాగేశ్వరరావు, ప్రైవేటు ఆస్పత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

వారంలో మూడు రోజులు శ్రీవారి ప్రసాదం విక్రయాలు

సాగర్‌నగర్, సెప్టెంబరు 3: రుషికొండలోని శ్రీమహాలక్ష్మి గోదాదేవి సహిత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఇకపై వారంలో మూడు రోజులు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదం లడ్డూ విక్రయాలు నిర్వహిస్తామని ఏఈవో జగన్మోహనాచార్యులు తెలిపారు. ప్రతి గురు, శుక్ర శనివారాల్లో భక్తులు లడ్డూ ప్రసాదాన్ని కొనుగోలు చేయవచ్చన్నారు. ప్రస్తుతం నెలలో రెండో శనివారం మాత్రమే విక్రయాలు నిర్వహిస్తున్నామని, భక్తుల కోరిక మేరకు మూడు రోజులు కొనసాగించేలా చర్యలు తీసుకున్నామన్నారు.

7 నుంచి గెద్దపేటలో గణపతి నవరాత్రులు

పద్మనాభం, సెప్టెంబరు 3: మండలంలోని కోరాడ పంచాయతీ పరిధి గెద్దపేటలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సమేత లక్ష్మీ గణపతి ఆలయంలో ఈనెల 7 నుండి 15 వరకు గణపతి నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఉత్సవాలలో భాగంగా ఎనిమిదో తేదీ నుంచి గణపతి హోమం, విశేష అభిషేకం, అష్టోత్తర నీరాజన మంత్రపుష్పం, విశేష అలంకరణ చేస్తామన్నారు. 15న పూర్ణాహుతి నిమజ్జనం ఉంటాయన్నారు. తొమ్మిది రోజులు బుద్ధి గణపతి, సిద్ధి గణపతి, ఓంకార గణపతి, విద్యా గణపతి, కన్నుమూల గణపతి, లంబోదర గణపతి, శాకాహార గణపతి, లక్ష్మీగణపతి, సాక్షి గణపతిగా స్వామిని అలంకరిస్తామని వివరించారు. ఉత్సవాలలో దంపతులు ప్రత్యక్షంగా పాల్గొని హోమం, అభిషేకాలు జరిపించుకోవడానికి రూ.1,516, ఆలయానికి రాలేని వారు రూ.1016 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9912665702, 9849596128 నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఫోటో : 3కుమార్51

మహిళల రక్షణకు 'వావా'


మాట్లాడుతున్న న్యాయవాది అనురాధ ఒబ్బిలిశెట్టి, తదితరులు

సిరిపురం, సెప్టెంబరు 3: మహిళా సాధికరతకు, బాధితులకు సాయమందించేందుకు వీలుగా విశాఖలో వుమెన్ అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ (వావా)ను ఏర్పాటు చేసినట్టు న్యాయవాది, అనురాధ ఒబ్బిలిశెట్టి తెలిపారు. జీవీఎంసీ ఎదురుగా ఓ హాల్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళా న్యాయవాదుల సమస్యలపై మాత్రమే కాకుండా, సమాజంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలకు అండగా సంఘం పనిచేస్తుందన్నారు. పేద మహిళలకు ఉచితంగా న్యాయసేవలు అందించడంతో పాటు వారికి చట్టపరమైన అంశాలు, హక్కులపై అవగాహన కల్పిస్తామన్నారు. దుబాయ్‌లో అడ్వకేట్‌గా సేవలందిస్తున్న తాను గల్ఫ్‌లో పనిచేస్తున్న భారతీయులకు న్యాయపరంగా సేవలందిస్తున్నానన్నారు. ఇప్పటికే ఉరశిక్ష పడిన ముద్దాయిలను కాపాడానన్నారు. వావా అధ్యక్షురాలు అనురాధ పప్పు మాట్లాడుతూ ఉన్నత ఆశయాలు, ఆలోచనలతో సంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. సంయుక్త కార్యదర్శి పి.పద్మాబాయి, కోశాధికారి బి.రమాదేవి, సభ్యులు ఎస్.హేమలత, డి.సుకన్య, ఐ.ఎస్.కే.కృష్ణవేణి పాల్గొన్నారు.

జనసేన పార్టీలో చేరికలు


పార్టీలో చేరిన వారితో పంచకర్ల సందీప్, నేతలు

భీమునిపట్నం, సెప్టెంబరు 3: కృష్ణాకాలనీకి చెందిన ముస్లిం మైనారిటీ నేత మహమ్మద్ ఇస్మాయల్ ఆధ్వర్యంలో యువకులు జనసేన పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇన్‌చార్జి పంచకర్ల సందీప్ ఆధ్వర్యంలో ఎండీ ఇషాక్, షేక్ షకీల్, షేక్ ఇమ్రాన్‌లతో బాటు వర్దన్, ఎస్.బబ్బు, పవన్, శేఖర్, ఈశ్వర్ సాయి, ఆకాష్, రాజు తదితరులు పార్టీలో చేరారు. వారందరికీ సందీప్, అక్కరమాని దివాకర్ కండువాలు కప్పి ఆహ్వానించారు. జనసేన బలోపేతానికి కృషి చేస్తామన్నారు.